రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త



# రంగులు మారుతున్న పంచాయతీ రాజకీయం

## ఎన్నికల వేళ నేతల కుప్పిగంతులు

**స్థానిక పరిస్థితులకే నేతల ప్రాధాన్యం - మంబాపూర్ పంచాయతీలో పలువురు బిఆర్ఎస్‌కు గుడ్‌బై - కాంగ్రెస్ బలపరిచిన సాయిని మహాదేవికి మద్దతు - సర్పంచ్ కుర్చీ ఆశించిన మాజీ ఎంపిటిసి శ్రీనివాస్‌కు భంగపాటు - తిరుగుబాటు అభ్యర్థిగా బరిలో భార్గవి - గాజీపూర్‌లో కాంగ్రెస్ నుంచి పలువురు బిఆర్ఎస్‌కు జంప్**



బిఆర్ఎస్‌లో చేరిన గాజీపూర్ కాంగ్రెస్ నాయకులు



కాంగ్రెస్‌లో చేరిన మంబాపూర్ బిఆర్ఎస్ నాయకులు

**పెద్దేముల్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికల వేళ స్థానిక పరిస్థితులకు అనుగుణంగా రాజకీయం రంగులు మార్చుకుంటోంది. ప్రధాన పార్టీల నుంచి కప్పగంతులు పెరుగుతున్నాయి. పోటీలో ఉన్న వారి పట్ల విముఖ భావంతో కొందరు, తాము మద్దతు ఇచ్చే అభ్యర్థి గెలుపే లక్ష్యంగా మరికొందరు తమ రాజకీయ వ్యూహాలను మార్చుకుంటున్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండటంతో ఇప్పటి వరకూ వేర్వేరు పార్టీలలో ఉన్న స్థానిక నేతలు కాంగ్రెస్‌కు జై కొడుతుండగా.. కాంగ్రెస్ నుంచి కొందరు బిఆర్ఎస్‌కు మారుతున్నారు. పెద్దేముల్ మండలంలో 38 పంచాయతీలు ఉండగా అందులో నాలుగు పంచాయతీలు ఏకగ్రీవం అయ్యాయి. మిగిలిన 34 పంచాయతీలకు గాను మారేపల్లి, పెద్దేముల్, జనగాం, మంబాపూర్, గాజీపూర్, ఇందూర్, అరికిచర్ల, నాగులపల్లి, గోపాల్‌పూర్, బండమీదిపల్లి, కొండాపూర్, రేగొండి పంచాయతీలలో తీవ్ర పోటీ నెలకొంది. అక్కడ ఇరు పక్షాల నేతలు ఎన్నిను ప్రతిష్టాత్మంగా తీసుకుని గెలుపే లక్ష్యంగా వ్యూహ ప్రతి వ్యూహాలలో నిమగ్నమయ్యారు.
మంబాపూర్ పంచాయతీ పోరును పరిశీలిస్తే ఇక్కడి సర్పంచ్ స్థానం మహిళలకు రిజర్వు అయింది. సర్పంచ్ అభ్యర్థిగా తన సతీమణి భార్గవిని రంగంలోకి దింపాలని మాజీ ఎంపిటిసి యాలటి శ్రీనివాస్(కాంగ్రెస్) ఆశించారు. ఇందుకు పార్టీలోనే అసమ్మతి రాగం వినిపించడంతో ఆయన తన భార్యతో తిరుగుబాటు అభ్యర్థిగా నామినేషన్ వేయించటం చర్చనీయాంసమైంది. ఇక్కడ కాంగ్రెస్ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సాయిని మహదేవికి పలువురు బిఆర్ఎస్ నేతలు మద్దతు ఇవ్వడంతో స్థానిక రాజకీయం కొత్త పుంతలు తొక్కింది. కోటపల్లి మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ ఎస్.నారాయన్‌రెడ్డి అధ్వర్యంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి సమక్షంలో మాజీ సర్పంచ్‌లు బోయిని నారాయణ, రెగొండి శ్రావన్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముజీప్, పల్లె నాగేందర్, హన్మగల్ల అనంతయ్య, సుందర్ తదితరులు తమ అనుచరులతో కలిసి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని సర్పంచ్ అభ్యర్థికి బాసటగా నిలవటానికి ముందుకు వచ్చారు.
2019లో జరిగిన ఎంపిటిసి ఎన్నికలలో మంబాపూర్ సెగ్మెంట్ నుంచి అప్పట్లో టీఆర్ఎస్‌లో ఉన్న యాలటి శ్రీనివాస్ కాంగ్రెస్ తరఫున పోటీ చేసిన నారాయణరెడ్డితో తలబడి విజయకేతనం ఎగురవేశారు. ఆ తర్వాత నాటి ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డితోపాటు నారాయరెడ్డి టిఆర్ఎస్ కండువా కప్పుకున్నారు. అయితే తాండూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ నుంచి నారాయణరెడ్డి ఎమ్మెల్యే టికెట్ ఆశించారు. హైకమాండ్ ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకోకపోవడంతో అలకబూనిన నారాయణరెడ్డి మిగతా 2లో

# రూ.55 లక్షలు తీన్ బార్



బ్రాహ్మణపల్లిలో వేలం నిర్వహిస్తున్న గ్రామపెద్దలు

**బ్రాహ్మణపల్లిలో సర్పంచ్ పదవికి బహిరంగ వేలం**

**ధిక్కరిస్తే రూ.1.10 కోట్ల జరిమానా గ్రామస్తుల హుకుం**

**ఆ ఊళ్లో సర్పంచ్ పదవి ఏకంగా రూ.అర కోటికి పైగా పలికింది. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నిక చేసుకోవాల్సిన సర్పంచ్ కుర్చీకి బహిరంగ వేలం వేశారు. ఈ సంఘటన రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలం బ్రాహ్మణపల్లి పంచాయతీలో చోటు చేసుకుంది. సర్పంచ్ పదవి కోసం ఎక్‌బార్..దో బార్ అంటూ బహిరంగంగా వేలం నిర్వహించటం సంచలనమైంది.**

**మాడ్గుల, డిసెంబరు 3, ప్రభాతవార్త:** గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికలు జోరందుకున్నాయి. కొన్ని చోట్ల పంచాయతీ పగ్గాల కోసం హోరా హోరీ పోరు సాగుతుండగా మరి కొన్ని చోట్ల ఏకగ్రీవాల కోసం పార్టీలు జోరుగా ప్రయత్నాలు చేస్తున్నాయి. నామినేషన్ల హడావుడి, గ్రూపు రాజకీయాలు, విజయం కోసం ఎత్తులు పైఎత్తులతో కూడిన రాజకీయాలతో వేడెక్కే గ్రామాలు కూడా చిత్రంగా ఐక్యతా రాగం వినిపిస్తున్నాయి. సర్పంచ్ పదవులకు వేలం నిర్వహించడంపై ఈసీ హెచ్చరించినా లెక్క చేయడం లేదు.. పోటీలో ఉండి పోటాపోటీగా ఓటర్లకు డబ్బు, మద్యం పంపిణీ చేయడం కంటే గ్రామాభివృద్ధి కోసం వేలం పాట నిర్వహించి పదవిని ఏకగ్రీవం చేసుకుంటే తప్పేంటి? అని పలువురు ప్రశ్నిస్తున్నారు. తాజాగా బుధవారం మాడ్గుల మండలంలో సర్పంచ్ పదవి కోసం బహిరంగంగా వేలంపాట నిర్వహించారు. మూడో విడత నామినేషన్ల పర్వం ప్రారంభం కాగా తొలిరోజే మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి పంచాయతీలో నిర్మాణం ఉన్న పాఠశాల ఆవరణలో సర్పంచ్ పదవి కోసం బహిరంగ వేలం పాటను నిర్వహించారు. ఏక్ బార్.. దోబార్ అంటూ.. సర్పంచ్ పదవిని వేలం వేయగా వేముల సందీప్ రూ.55 లక్షలకు సర్పంచ్ పదవిని దక్కించుకున్నారు. గ్రామంలో ఎవరైనా ఈ వేలం పాటకు వ్యతిరేకంగా నామినేషన్ వేస్తే రూ. కోటి 10 లక్షలు చెల్లించాలని హుకుం జారీ చేశారు. మరో రెండు రోజులపాటు నామినేషన్ల స్వీకరణ కొనసాగనుండటంతె వేలం పాట నిర్ణయానికి అందరూ కట్టుబడి ఉంటారా లేదా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

**పల్లెతండాలో...**
మాడ్గుల మండలంలో మూడో విడతలో జరిగే పంచాయతీ ఎన్నికల్లోనూ ఏకగ్రీవం పరంపర కొనసాగుతోంది. ఇప్పటికే కొర్రతండా పంచాయతీలో మిగతా 2లో



కేంద్రమంత్రికి వినతిపత్రం అందిస్తున్న సిసిఐ యూనియన్ నేతలు

# సిసిఐకి రూ.100 కోట్లు ఇవ్వండి

**ప్రైవేటుకు ధీటుగా సిమెంట్ ఉత్పత్తి చేస్తాం**

**కేంద్రమంత్రికి యూనియన్ నాయకుల విజ్ఞప్తి**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 3, ప్రభాత వార్త :** సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (తాండూరు)ను ఆధునీకరించి ఉత్పత్తులు మరింత మెరుగు పరిచేందుకు రూ.100 కోట్లు ఇవ్వాలని కేంద్ర భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని ఉద్యోగ సంఘాలు కోరాయి. తాండూరు సిసిఐ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు బాలశంకర్, ప్రధాన కార్యదర్శి వంశీ కృష్ణ నేతృత్వంలో బుధవారం ఢిల్లీలో మంత్రితో భేటీ జరిపారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి సహకారంతో మిగతా 2లో





## సికింద్రాబాద్ జోన్‌లో బోడుప్పల్ కార్పొరేషన్

**పరిధిని ఖరారు చేస్తూ ఉత్తర్వులు**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 3, ప్రభాతవార్త :** జిహెచ్ఎంసిలో విలీనమైన మున్సిపాల్టీలకు జోన్ల పరిధిని ఖరారు చేస్తూ జిహెచ్ఎంసి కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. నగర శివారులోని 27మున్సిపాల్టీలు జిహెచ ఎంసిలో విలీనం చేసిన సంగతి తెలిసిందే. ఇక మేడ్చల్ జిల్లా పరిధిలో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్లకు, మున్సిపాల్టీలకు జోన్ల (పరిధి)ను ఖరారు ఈ విధంగ ఉన్నాయి. మేడ్చల్ జిల్లా పరిధిలో ఉన్న బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్‌ను సికింద్రాబాద్ జోన్ కింద పరిగణించారు. దమ్మాయిగూడ మున్సిపాల్టీ ఎల్‌బి నగర్ జోన్‌లోకి తీసుకున్నారు. దుండిగల్ మున్సిపాల్టీని కూకట్‌పల్లి జోన్‌లోకి చేర్చారు. ఘట్‌కేసర్ మున్సిపాల్టీని ఎల్‌బినగర్ జోన్‌లోకి తీసుకున్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాల్టీని కూకట్‌పల్లి జోన్‌లోకి చేర్చారు. జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌ను సికింద్రాబాద్ జోన్ పరిధిలోకి చేర్చారు. కొంపల్లి మున్సిపాల్టీని కూకట్‌పల్లి జోన్‌లోకి చేర్చారు. మేడ్చల్ మున్సిపాల్టీని కూకట్‌పల్లి జోన్‌లోకి తీసుకున్నారు. నాగారం మున్సిపాల్టీని సికింద్రాబాద్ జోన్‌లోకి చేర్చారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌ను కూకట్‌పల్లి జోన్‌లోకి తీసుకున్నారు. ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఎల్‌బినగర్ జోన్‌లోకి చేర్చారు. పోచారం మున్సిపాల్టీని ఎల్‌బి నగర్ జోన్‌లోకి చేర్చారు. తూంకుంట మున్సిపాల్టీని సికింద్రాబాద్ జోన్‌లోకి తీసుకున్నారు. ఇక ఆయా జోన్ల పరిధిలో ఆయా మున్సిపాల్టీలు మిగతా 2లో

# ప్రతి ఫైల్‌కూ రహస్య కోడ్



**తాండూరు సబ్‌రిజిస్ట్రార్ ఆఫీసులో దళారులుగా డాక్యుమెంట్ రైటర్లు**

**ప్రతి డాక్యుమెంట్‌పైనా ఓ తెల్లటి పేపర్**

**'కోడ్' చూశాకే ఫైల్ ముందుకు కదిలేది**

**ఇల్లీగల్ లేఔట్లకు లక్షల్లో లంచాలు**

**రూ.కోట్లకు పడగెత్తిన అధికారులు**

**రెండేళ్లలో ఎసిబి వలలో ఇద్దరు సబ్ రిజిస్ట్రార్లు**

**ఆర్నెల్ల క్రితమే ఇద్దరు ఇన్చార్జులు సస్పెన్షన్**

**తీరు మారని రిజిస్ట్రేషన్ల శాఖ**

**ప్రభాతవార్త, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** ఒకవైపు గ్రామపంచాయతీ ఎన్నికల్లో అంతా బిజీగా ఉండగా ఇదే అదనుగా పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి తంతు జోరుగా సాగుతోంది. ఏసీబీ శాఖ కొంతకాలంగా రాష్ట్ర వ్యాప్తంగా విరుచుకుపడుతున్నా ఇంకా పలు శాఖల్లో లంచాల ప్రవాహం ఆగడం లేదు. తాజాగా తాండూరులో జరిగిన ఏసీబీ దాడుల్లో ఇన్‌ఛార్జ్ సబ్ రిజిస్ట్రార్, ఇద్దరు డాక్యుమెంట్ రైటర్లు చిక్కుకున్నారు. రూ.16 వేల లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయారు. తాండూరులో ఏసీబీ దాడుల సంఘటనలు కొత్తేమీ కాదని అంటున్నారు. ఐదారు నెలల క్రితమే మున్సిపల్ ఉద్యోగి ఒకరు అడ్డంగా దొరికిపోయారు. యేడాది క్రితమే సబ్ కలెక్టరేట్‌లో ఓ కీలక ఉద్యోగి ఏసీబీకి చిక్కారు. రెండేండ్ల క్రితం ఓ సబ్‌రిజిస్ట్రార్ పట్టుబడ్డారు. బుధవారం మరోసారి ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్ సాయికుమార్ లంచం తీసుకుంటూ దొరికిపోయారు. అవినీతికి మధ్యవర్తులుగా వ్యవహరించిన డాక్యుమెంట్ రైటర్, సహాయకులు కూడా ఏసీబీకి పట్టుబడ్డారు. దెబ్బకు తాండూరులో డాక్యుమెంట్ రైటర్లు దుకాణాలు బంద్ చేశారు. సెల్‌ఫోన్‌లు స్విచాఫ్ చేసి అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు తెలిసింది. రెండు, మూడు రోజుల వరకు ఆ ప్రాంతమంతా నిర్మానుష్యంగా మారుతుంది. ఐదారు రోజుల తర్వాత పరిస్థితి యధాతథంగా మారుతుంది.
తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్ నియోజకవర్గాలలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అవినీతి నిత్య తంతుగా సాగుతోంది. అందుకు పలువురు డాక్యుమెంట్ రైటర్లే ప్రధాన కారణమని ఆరోపణలు వస్తున్నాయి. ప్రతి డాక్యుమెంట్‌కు ఫిఫ్టీ ఫిఫ్టీ వాటాలు పంచుకుంటున్నారు. ఒక డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్ చేయాలంటే రైటర్లే ముందస్తుగా బేరం కుదుర్చుకుంటారు. గజాల చొప్పున రేట్లు నిర్ణయిస్తున్నారు. ప్రతి చిన్న డాక్యుమెంట్‌కు రూ.3 వేల నుంచి ఐదు వేల రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. అందులో సగభాగం సబ్ రిజిస్ట్రార్, సిబ్బందికి వాటాలు పంచి పెడుతున్నారు. పెద్ద డాక్యుమెంట్లకు, లిటిగేషన్ ఉన్న ఆస్తుల రిజిస్ట్రేషన్లకు భారీ ఎత్తున వసూలు చేస్తుంటారు. ఒక్కో డాక్యుమెంట్‌కు రూ.10 వేల నుంచి 20 వేల వరకు గుంజుతున్నారు. ఇల్లీగల్ లేఔట్లకు లక్షల్లో లంచాలు వసూలు చేస్తున్నారు. సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు వేళలు ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లే సమయంలో డాక్యుమెంట్ రైటర్లు లంచాలను అందజేస్తుంటారని తెలిసింది. ప్రతి డాక్యుమెంట్‌పై ఓ తెల్లటి పేపర్ ఉంటుంది. డాక్యు మెంట్‌పై 'కోడ్' చేస్తుంటారని, అది చూసుకున్న తర్వాతనే ఫైల్ ముం దుకు కదులుతుందని తెలిసింది. జిల్లాలో పని చేస్తున్న చాలామంది డాక్యుమెంట్ రైటర్లకు గతంలో పెద్దగా ఆస్తులేమీ లేవని తెలిసింది. ఈ విభాగాన్ని ఎంచుకున్న తర్వాతనే కోట్లకు పడగెత్తారని ఆరోపణలు వస్తున్నాయి. తమ పేరిట, కుటుంబ సభ్యుల పేరిట కోట్ల రూపాయల విలువ చేసే భూములు, భవనాలు, కార్లు, ఆభరణాలు కొనుగోలు చేసినట్లు తెలుస్తున్నది. వాటిపై ఏనాడూ దాడులు జరుగక పోవడం వల్ల భరితెగించిపోయారు. కొంతమంది డాక్యుమెంట్ రైటర్లు అధికారంలో ఉన్న పార్టీ జెండాలు మోయడం, బడా నేతల పక్కగా ఉంటూ ఫోటోలలో కనిపించడం ఇటీవల రివాజుగా మారింది. దీన్ని అడ్డంగా పెట్టుకుని సబ్ రిజిస్ట్రార్లను బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతూ డాక్యుమెంట్లను క్లియర్ చేయించుకుంటున్నట్లు తెలిసింది. ఆరేడు నెలల క్రితం ఇల్లీగల్‌గా డాక్యుమెంట్లు క్లియర్ చేసిన ఇద్దరు ఉద్యోగులపై శాఖపరమైన చర్యలు తీసుకున్నారు. వారిని కొద్ది రోజుల పాటు విధుల నుంచి సస్పెండ్ చేశారు. కానీ పూర్తిస్థాయి విచారణ చేపట్టడంలో ఉన్నతాధికారులు విఫలమైనారు. సుమారు 3 వేల ఇల్లీగల్ డాక్యుమెంట్లను క్లియర్ చేశారు. తాజాగా ఇన్చార్జ్ సబ్ రిజిస్ట్రార్ సాయికుమార్ కూడా లోగడ ఇల్లీగల్ డాక్యుమెంట్ కేసు నుంచి తప్పించుకున్నా ఇప్పుడు ఏసీబీకి చిక్కడం చర్చనీయంగా మారింది.

**బెయిల్ రావడం కష్టమే..**
ఏసీబీకి చిక్కితే బెయిల్ రావడం కూడా కష్టతరమేనని న్యాయ నిపుణులు అంటున్నారు. సుమారు 40 రోజుల పాటు రిమాండ్‌కు మిగతా 2లో





తాండూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

**తాండూరులో ఎసిబి దాడులు..!**

**రూ.16,500 లంచం తీసుకుంటు దొరికిపోయిన ఇన్‌చార్జ్ సబ్ రిజిస్ట్రార్**

**ఇద్దరు డాక్యుమెంట్ రైటర్లను అదుపులోకి తీసుకొని విచారణ**

వివరాలు మెయిన్‌లో

# అవశేఖర్ మృతితో అట్టుడుకుతున్న కంసాన్‌పల్లి

**షాద్‌నగర్, డిసెంబరు 3, ప్రభాతవార్త :** షాద్‌నగర్ నియోజకవర్గం ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా నామినేషన్ వేసిన ఓ వార్డు అభ్యర్థి మృతి అనుమానాస్పదంగా మారడంతో నియోజకవర్గ వ్యాప్తంగా రాజకీయ సంచలనం రేకెత్తిస్తుంది.కంసాన్ పల్లి గ్రామానికి చెందిన బిజెపి పార్టీ మద్దతుదారుడు ఆవశేఖర్ అనే యువకుడు నాలుగో వార్డుకు నామినేషన్ వేశాడు. అయితే అతని నామినేషన్ను ఉపసంహరించుకోవాలని గ్రామానికి చెందిన కొంతమంది తనపై ఒత్తిడి తెచ్చారని బెదిరింపులకు దిగారని గ్రామస్తులు కుటుంబ సభ్యులు ఆరోపిస్తుండడంతో కథ మలుపు తిరిగింది. అంతకుముందు శేఖర్ మాట్లాడిన ఆడియోలో తనను బెదిరిస్తున్నారని నామినేషన్ ఉపసంహరించుకోవాలని చెబుతున్నారని చెబుతున్న ఆడియో కూడా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.ఈ నేపథ్యంలో రాత్రి 11 గంటల సమయంలో చిలకమ్రి రైల్వే పట్టాల వద్ద శేఖర్ మృతదేహం కనిపించడంతో గ్రామంలో అలజడి మొదలైంది. రైల్వే పోలీసులు పట్టాలపై దొరికిన బృదేహాన్ని కంసాన్ పల్లి గ్రామానికి చెందిన ఆవ శేఖర్ దని చెప్పడంతో గ్రామంలో విషాదఛాయలు అలుపుకున్నాయి. గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు కంది యాదయ్య గౌడ్ మరి కొంతమంది బెదిరించారంటూ గ్రామానికి చెందిన మరి కొంతమంది మీడియా ముందు చెప్పడంతో సంచలనం రేకెత్తించింది. అయితే ఈ అంశంపై కంది యాదయ్య గౌడ్ మీడియా ముందు స్పందించారు తనను రాజకీయంగా ఎదుర్కోలేక తనకు అడ్డొస్తున్నాడన్న కక్షతో అమాయకపు వ్యక్తిని బలిపశువు చేసిన కొంతమంది కాంగ్రెస్ నాయకుల తీరు గురించి ఆయన మీడియా ప్రకటన విడుదల చేశారు నాలుగో వార్డ్ బిజెపి అభ్యర్థి ఆవశేఖర్ మృతికి కారకుడు ఆ గ్రామ కాంగ్రెస్ నాయకుడు నరేందర్ రెడ్డి అంటూ అతను గత రాత్రి శేఖర్‌ను తన ఫామ్ హౌస్ కు పిలిపించుకున్నాడు అంటూ మీడియా ప్రకటన విడుదల చేశారు. ఆవ శేఖర్ ను చంపి ఆత్మహత్యగా చిత్రీకరించారని దీనిపై పూర్తి విచారణ జరపాలని కంది యాదయ్య గౌడ్ మీడియా ప్రకటనలో పేర్కొన్నారు. మిగతా 2లో





మాట్లాడుతున్న మృతుని కుటుంబ సభ్యులు





క్లస్టర్ కేంద్రం వద్ద వివరాలను సేకరిస్తున్న డిఎస్‌పి

# నామినేషన్ పత్రాలు మాయం

**గోట్లపల్లి క్లస్టర్‌లో కలకలం**

**పెద్దేముల్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా సర్పంచ్, వార్డు మెంబర్ల ఉపసంహరణకు సోమవారం చివరి రోజు కావడంతో ఆయా అభ్యర్థులు విత్ డ్రా చేసుకునేందుకు సమాయత్తం అవుతున్న తరుణంలో వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం గొట్లపల్లి క్లస్టర్‌లో కలకలం నెలకొంది. గొట్లపల్లి క్లస్టర్‌లో మూడు గ్రామాలకు సంబందించిన నామినేషన్ పత్రాలు మాయం కావడంతో సంబందిత అధికారులలో అలజడి మొదలైంది. గొట్లపల్లి క్లస్టర్‌లో గొట్లపల్లి గ్రామానికి సంబందించిన సర్పంచ్ స్థానం కోసం నలుగురు, వార్డులకు గాను 16 నామినేషన్‌లు దాఖలు అయ్యాయి. హన్మాపూర్ గ్రామానికి సంబందించిన సర్పంచ్ స్థానం కోసం ఏడుగురు, వార్డులకు గాను 17 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. గిర్మాపూర్ గ్రామానికి సర్పంచ్ స్థానం కోసం నలుగురు, వార్డులకు గాను 14 మంది అభ్యర్థులు నామినేషన్ వేసారు. జైరాంతాండా(ఐ) సర్పంచ్ స్థానం కోసం ఐదుగురు, వార్డులకు గాను 21 మంది అభ్యర్థులు నామినేషన్లు వేసారు. అయితే ఎప్పటి మాదిరిగా ఉదయం యంపిడబ్లు(మల్టిపర్పస్ వర్కర్) నర్సప్ప పంచాయతీ కార్యాలయం తాళము తెరవడానికి వెళ్ళగా అక్కడ తాళం విరగొట్టి ఉండటంతో అవాక్కయ్యారు. ఇట్టి సమాచారాన్ని ఆర్‌ఓ కోటయ్య, ఏఆర్‌ఓ అంజయ్య, పంచాయతీ కార్యదర్శి పరమేష్‌లకు తెలిపారు. దీంతో అక్కడికి వారు వచ్చి చూడగా కొన్ని నామినేషన్ పత్రాలు చిందరవందరగా పడి ఉన్నాయి. దీంతో ఆందోళన చెందిన వారు పోలీసులకు సమాచారం అందించగా డిఎస్‌పి నర్సింగ్ యాదయ్య,ఎస్ఐ శంకర్ సంఘటన స్థలాన్ని పరిశీలించి గ్రామస్థుల నుంచి సమాచారం తెలుసుకున్నారు. తాండూరు అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ గొట్లపల్లి క్లస్టర్‌ను సందర్శించి అపహరణకు గురైన నామినేషన్ పత్రాల విషయాన్ని తహసిల్దార్ వెంకటేష్ ప్రసాద్, యంపిడిఓ రతన్‌సింగ్, సంబందిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్‌కు నివేదిక రూపంలో పంపాలని మిగతా 2లో

## ముంబయి ఇండియన్ క్రికెట్ జట్టుకు క్రాంతిరెడ్డి ఎంపిక

**కీసర, డిసెంబరు 3, ప్రభాతవార్త :** ముంబాయి ఇండియన్ క్రికెట్ జట్టుకు కీసరకు చెందిన నల్ల క్రాంతిరెడ్డి ఎంపిక అయ్యారు. బుధవారం ఈ సందర్భంగా కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామి ఆలయంలో నల్ల కాంత్రిరెడ్డి తల్లిదండ్రులు నల్ల రామకృష్ణరెడ్డి,రాణిలతో కలిసి పూజలు చేసి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. సాదారణ కుటుంబంలో జన్మించిన క్రాంతిరెడ్డి డబ్ల్యుపిఎల్ 2026కు ఎంపిక కావటంతో తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. టిజి స్పోర్ట్సు అథారిటీ చైర్మన్ శివసేనరెడ్డికి, ఆ జట్టుకు ఎంపికైన నల్ల క్రాంతిరెడ్డికి అభినందనలు తెలియజేశారు.



కీసరగుట్ట శ్రీభవానిరామలింగేశ్వరస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న దృశ్యం

## సర్పంచి బరిలో 53 మంది

**నందిగామ, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** నందిగామ మండలంలో చివరి రోజు బరిలో ఉన్న సర్పంచ్ అభ్యర్థుల జాబితాను నందిగామ ఎంపీడీవో సుమతి బుధవారం సాయంత్రం వెల్లడించారు. నందిగామ మండలంలో 19 గ్రామపంచాయతీలు ఉండగా 140 సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో పరిశీలనలో 45 దరఖాస్తులను తొలగించడంతో 95 మంది అభ్యర్థులు మిగిలారు. 170 వార్డులకు గాను 570 మంది నామినేషన్ వేయగా పరిశీలనలో 506 మంది అభ్యర్థులు మిగిలారు. చివరి రోజు 105 మంది పోటి నుండి వైదొలగగా 401 మంది బరిలో ఉన్నట్లు ఎంపీడీవో సుమతి తెలిపారు.

**బిఆర్ఎస్‌లో భగ్గుమన్న వర్గ పోరు**
బిఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్న నందిగామలో అంతర్గత ముసలం ప్రారంభమైంది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ అనంతరం పదేళ్ల కాలం నుంచి గుబాలించిన గులాబీ వనంలో గత ఏడాది నుండి వర్గపోరు మొదలైంది. మలిదశ తెలంగాణ ఉద్యమం కాలం నుడి పోరాడిన ఉద్యమకారులను ఆ పార్టీ హైకమాడ్ విస్మరించడంపై వారు అలక బూనినట్లు విశ్వసనీయ వర్గాల ద్వార తెలిసింది. ఇటీవల నందిగామలో జరిగిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ పర్వంలో కానీ, ర్యాలీలో కానీ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కనిపించకపోవడంపై ఈ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. గేమ్ చేంజెస్ ట్రబుల్ షూటర్‌గా ముద్రపడిన సీనియర్ నేతలు ఎటు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సిందే.

# యాదయ్య గౌడ్ బెదిరించడంతోనే నా తమ్ముడు చనిపోయాడు

**శేఖర్ సోదరుడు బాలరాజ్ యాదయ్య**

**షాద్‌నగర్, డిసెంబరు 3, ప్రభాతవార్త :** శేఖర్ ను నిన్న ఇద్దరూ బైక్ పై ఎక్కించుకొని వెళ్లారు.. ఆ తర్వాత శేఖర్ తిరిగి రాలేదు రాత్రి శేఖర్ చనిపోయాడని చెప్పారని కంసాన్ పల్లి గ్రామానికి చెందిన మృతుడు ఆవశేఖర్ తల్లి కవిత ఆవేదన వ్యక్తం చేశారు. ఆమె బుధవారం మీడియాతో మాట్లాడారు. తన కొడుకు శేఖర్‌ను పోటీ నుండి తప్పుకోవాలని టిఆర్ఎస్ వాళ్ళు వచ్చి బలవంత పెట్టారని లక్ష రూపాయలు ఇస్తాము పక్కకు తప్పు కోవాలని చెప్పారని దానికి శేఖర్ ఒప్పుకోలేదని కవిత తెలిపారు. మళ్లీ వాళ్లే వచ్చి నీకు ఓట్లు రావు పక్కకు తప్పుకోవాలని చెప్పినట్లు కవిత చెప్పారు. 10 ఓట్లు వచ్చిన సరే ఓడిపోయినా సరే రాజీ పడనని శేఖర్ చెప్పాడని అయితే దీనికి రాజకీయ వచ్చిన వాళ్ళు టిఆర్ఎస్ నాయకులు ఇంత జిద్దు పడితే నీ సంగతి చూస్తామని తన ముందరే బెదిరించారని తల్లి కవిత ఆరోపించారు. తన కొడుకు మృతి ఎలా జరిగిందో దీని కారణమైన వారికి కూడా అలాంటి చావే రావాలని ఆమె మీడియాతో పేర్కొంది. కంది యాదయ్య గౌడ్ కారణం తన కొడుకు శేఖర్ మృతికి గ్రామానికి చెందిన కంది యాదయ్య గౌడ్ అలియాస్ సిపిఎం యాదయ్య కారణమని మృతుడు శేఖర్ తండ్రి ఆవ వెంకటయ్య మీడియాకు తెలిపారు. తన కొడుకు శేఖర్ మా కుటుంబానికి తెలియకుండానే నామినేషన్ వేశాడని గ్రామంలో టీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు చెబితేనే తమక విషయం తెలిసిందని వెంకటయ్య పేర్కొన్నారు. గ్రామానికి చెందిన కంది యాదయ్య గౌడ్ తన కుమారుని వేధించాడని నామినేషన్ వెనక్కి తీసుకోవాలని బెదిరించాలని తండ్రి వెంకటయ్య వాపోయాడు. దీనికి కారణం కంది యాదయ్య గౌడ్ అతని అనుచరులు అని పేర్కొన్నారు. నా తమ్ముడు అందుకే చనిపోయాడుశేఖర్ నా తమ్ముడని గ్రామానికి చెందిన కంది యాదయ్య గౌడ్ అలియాస్ సిపిఎం యాదయ్య బెదిరింపులతోని చనిపోయాడని ఈ విషయం తనకు స్వయంగా శేఖర్ ఫోన్ చేసి చెప్పాడని అతని సోదరుడు బాలరాజ్ మీడియాకు తెలిపారు. నిన్న ఫోన్ చేసి నన్ను యాదయ్య గౌడ్ బెదిరిస్తున్నాడని ఫోన్ ద్వారా చెప్పాడని దీనికి తాను ధైర్యం చెప్పానని ఇంతలోనే తన సోదరులు శేఖర్‌కు ఇలా జరుగుతుందని ఊహించలేదని బాలరాజ్ పేర్కొన్నారు. అరాచకాలు ఎక్కువే..గ్రామంలో భూములకు సంబంధించిన అరాచకాలు యాదయ్య గౌడ్ ఎక్కువగానే ఉన్నాయని తను తప్పులు చేసి మందిపై ఆ తప్పును వేయడం సరికాదని గ్రామ నాయకుడు మాజీ వైస్ ఎంపీపీ నరేందర్ రెడ్డి తెలిపారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో యాదయ్య గౌడ్ అరాచకాల గురించి ఎవరిని అడిగినా చెబుతారని నరేందర్ రెడ్డి తెలిపారు. శేఖర్ చెన్నయ్య అనే ఇద్దరు కలిసి తన వద్దకు వచ్చారని ఇలా యాదయ్య గౌడ్ బెదిరిస్తున్నాడు అని చెప్తే తాను పోలీసుల ప్రొటెక్షన్ ఏర్పాటు చేయిస్తానని స్వేచ్ఛగా ఎన్నికల్లో పాల్గొనాలని చెప్పినట్టు తెలిపారు. తన ఫామ్ హౌస్ వద్దకు వచ్చి తనకు వస్తున్న బెదిరింపుల గురించి చెప్పిన విషయం వాస్తవమేనని అయితే దీనిని రాజకీయంగా యాదయ్య గౌడ్ మరోలా చెబుతుండడం తగదని పేర్కొన్నారు. యాదయ్య గౌడ్ గతంలో ఉపసర్పంచ్ గా ఉన్నారని మళ్లీ ఉప సర్పంచ్ గా గెలిచి తన అరాచకాలను అక్రమాలను కొనసాగించేందుకు నిర్ణయించుకున్నాడని అందుకే శేఖర్ అడ్డు తొలగించుకుంటే సునయాసంగా గెలిచి తను అనుకున్న లక్ష్యం నెరవేరుతుందని పథకం ప్రకారం శేఖర్ చావుకు ప్రత్యక్షంగా పరోక్షంగా కారణమయ్యాడని నరేందర్ రెడ్డి మీడియాకు తెలిపారు. శేఖర్ నాతో చెప్పాడు..శేఖర్ నాతో వచ్చి తన బాధ పంచుకున్నాడు తనను గ్రామానికి చెందిన యాదయ్య గౌడ్ మరికొంతమంది అనుచరులు బెదిరిస్తున్నారని చెప్పడంతో తాను అతని వద్దకు వెళ్లి ఏం భయపడాల్సిన అవసరం లేదని ధైర్యం చెప్పినట్లు గ్రామానికి చెందిన చెన్నయ్య మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ తనకు ఎవరితో శత్రుత్వం లేదని తాను ఇతర విషయాలు చెప్పాల్సిన అవసరం లేదని ఉన్న వాస్తవం చెబుతానని చెన్నయ్య స్పష్టం చేశారు. శేఖర్ యాదయ్య బెదిరింపుల గురించి చెప్పాడని పేర్కొన్నారు. తానే అతనిని బైక్ పై ఎక్కించుకొని నరేందర్ రెడ్డి పటేల్ వద్దకు వెళ్లానని అక్కడ బెదిరింపుల గురించి ప్రస్తావించగా నరేందర్ రెడ్డి ధైర్యం ఇచ్చి పోలీసులను ఆశ్రయిద్దాం రేపు రమ్మని చెప్పాడని ఆ తర్వాత తాము వెళ్ళిపోయామని శేఖర్ ఏమయ్యాడో గ్రామంలో మరుసటి రోజు ఏం జరిగిందో తెలియదని పేర్కొన్నారు. ఎవరు చేసినా తప్పు తప్పేనని యాదయ్య గౌడ్ బెదిరింపుల వల్లే శేఖర్ చనిపోయాడని చెన్నయ్య మీడియాకు తెలిపారు.

**విచారణ జరపకోతే 12 నుంచి ఆందోళనలు : బిజెపి నేత రాజ్ భూపాల్**

**షాద్‌నగర్, డిసెంబరు 3, ప్రభాతవార్త :** అభ్యర్థులకు అదృష్టం ఉంటే పదవులు వరిస్తాయి.. ప్రజల ఆశీస్సులు ఉంటే గెలుపు వస్తుంది.. అంతేకానీ మంత్రులు, ఎమ్మెల్యేలు అండ చూసుకొని పోటీని అడ్డుకుంటే ఖబడ్దార్.. బిజెపి నాయకులను టచ్ చేస్తే చూస్తూ ఊరుకునేది లేదు.. అంటూ బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాం భూపాల్ గౌడ్ కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. ఫరూక్ నగర్ మండలం కంసాన్ పల్లి గ్రామంలో బిజెపి తరఫున నాలుగవ వార్డు నుంచి పోటీ చేస్తున్న ఆవశేఖర్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో బుధవారం గ్రామానికి వెళ్లిన జిల్లా అధ్యక్షుడు మృతుడి అంత్యక్రియలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ కాంగ్రెస్‌లు దుర్మార్గంతో



మాట్లాడుతున్న రాజ్ భూపాల్ గౌడ్

వ్యవహరిస్తూ యువకులను రాజకీయాల్లోకి రాకుండా అడ్డుకుంటున్నాయని అన్నారు. ఇకముందు ఇలాంటివి పునరావృతం అయితే తస్మాత్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఆవశేఖర్ కట్టర్ బిజెపి నాయకుడిగా ఉంటూ గ్రామంలో బిజెపికి వెలుగులు పంచాలని ప్రయత్నించాడని, అలాంటి వ్యక్తిపై ఒత్తిడి తెచ్చి అతని మరణానికి కారణమయ్యారని ఆరోపించారు. పోలీసులు సమగ్ర విచారణ జరిపి అలాంటి వ్యక్తులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు ఉన్నందున ఈనెల 11 వరకు పోలీసులకు డెడ్లైన్ పెడుతున్నామని, ఈలోపు నిందితులెవరో, మరణానికి కారణం ఏమిటో తేల్చకపోతే 12వ తేదీ నుంచి పోలీస్ స్టేషన్ల ముందు ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఆవ శేఖర్ కు న్యాయం చేసేందుకు రోడ్ ఎక్కాల్సి వస్తుందని అన్నారు. దురదృష్టకరమైన ఈ సంఘటన బిజెపిని దిగ్భ్రాంతికి గురిచేసిందని, భవిష్యత్తులో ఇలాంటివి చోటు చేసుకోకుండా బిజెపి నాయకులకు అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నేతలు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, వంశీకృష్ణ, సుధాకర్ అప్ప తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఇఓ శ్రీధర్

## దివ్యాంగులను తల్లిదండ్రులు ప్రోత్సహించాలి

**ఘట్‌కేసర్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లి అన్ని రంగాల్లో రాణించాలని మండల విధ్యాధికారి వి.శ్రీధర్ పేర్కొన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఇఓ శ్రీధర్ పాల్గొని మాట్లాడారు. దివ్యాంగుల తల్లిదండ్రులను ఆహ్వానించి వివిధ రకాల ఆటలపోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. దివ్యాంగులను ప్రోత్సహించేందుకు తోడ్పాటును అందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఘట్‌కేసర్ కాంప్లెక్ ప్రధానోపాధ్యాయులు కొమిరెడ్డి పాపిరెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదగిరిరావు, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ మహేశ్, ఎదులాబాద్ దివ్యాంగుల పునరావాసం కేంద్రం అధ్యక్షులు బి.రవి కోఆర్డినేటర్ పి.శివశంకర్, యాక్టివిస్ట్ బి.రజిని, ఈఐసిఆర్‌పి భార్గవి తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్ రహదారిపై బైఠాయించిన బిజెపి నాయకులు

## హిందూ దేవుళ్లపై సిఎం అనుచిత వ్యాఖ్యలు

**-సిఎం దిష్టిబొమ్మ దగ్ధంకు బిజెపి యత్నం**
**-ధర్నా..నాయకులను అడ్డుకున్న పోలీసులు**

**ఘట్‌కేసర్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** హిందూ దేవుళ్లపై సీఎం రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేయడం తగదని మున్సిపల్ బిజెపి అద్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దేవతలపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం ఘట్‌కేసర్‌లో బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. మున్సిపల్ అధ్యక్షులు మహిపాల్‌రెడ్డితో పాటు నాయకులు అంబేద్కర్ చౌరస్తా వద్ద రహదారిపై బైఠాయించి ధర్నా చేశారు. సీఎంకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ సీఎం దిష్టిబొమ్మను దహనం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. హిందువుల మనోభావాలను దెబ్బతీసేలలా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడటం సమంజసంగా లేదని ఆయన హిందూజాతికి క్షమాపణ చెప్పాలని మహిపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కార్యదర్శి విప్పర్ల హనుమాన్, మున్సిపల్ ఉపాధ్యక్షులు గుండ్ల రామతీర్థ, ప్రధాన కార్యదర్శి చెల్లక శ్రీధర్, కోశాధికారి మెడబోయిన నరేశ, బిజెవైఎం అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, ఉపాధ్యక్షులు అనిల్‌గౌడ్, ప్రధానకార్యదర్శి సురేంద్ర, నాయకులు ఎదుగని శ్రీరాములు, పల్లె మధుసూధన్‌గౌడ్, బండ్లగూడెం కిషోర్‌కుమార్‌గౌడ్, శోభన్, కట్ట మధుసూధన్‌రెడ్డి, ఉదయ్, సుమిత్, బూత్ అధ్యక్షులు ఆకుల పద్మ, మమత శర్మ, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవశేఖర్ మృతితో అట్టుడుకుతున్న కంసాన్‌పల్లి

(మొదటి పేజీ తరువాయి)

దీంతో టిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల వాడి వేడి విమర్శలు తెరపైకి వస్తున్నాయి. శేఖర్ మృతికి మేము కారణం కాదు అంటే మేము కారణం కాదు అంటూ పరస్పర ఆరోపణలు గుప్పించు కుంటు న్నారు. శేఖర్ బలహీనతను కొందరు ఆసరాగా చేసుకొని అతని నామినేషన్ నుండి విత్ డ్రా చేసుకోవడానికి బెదిరింపులకు దిగారు అన్నది మాత్రం వాస్తవం కానీ ఆ బెదిరించింది ఎవరు? ఏం కథ అన్నది పోలీసులు తేల్చాల్సి ఉంది. శేఖర్ మృతితో గ్రామంలో ఉద్విగ్న , ఉద్రిక్తత వాతావరణం నెలకొంది. శేఖర్ మృతికి కారకులు ఎవరైనా ఉంటారు అసలు శేఖర్ ను కిడ్నాప్ చేశారని మరికొందరు అంటున్నారు. నిన్న శేఖర్ ను ఎవరు పిలిచి తీసుకువెళ్లారు ఎక్కడికి తీసుకువెళ్లారు అక్కడ ఏం జరిగింది? అతను రైల్వే పట్టాలపై ఎలా వచ్చాడు..? శేఖర్ ది హత్య లేక ఆత్మహ? కూడా పోలీసులు నిర్ధారించాల్సిన అవసరం ఉంది. శేఖర్ మృతదేహం ప్రస్తుతం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మార్చురీలో ఉంది. గ్రామస్తులు ఈ ఘటనపై తీవ్ర అగ్రహావేశాలతో ఉన్నారు. రాజకీయాలు ఉంటాయి కానీ ఇలాంటి బెదిరింపులు బ్లాక్మెయిలింగ్ లు సరికావని చెబుతున్నారు. వాస్తవాలు నిగ్గు తేల్చాల్సి ఉంది. ఇదిలా ఉండగా యాదయ్య గౌడ్ ఇచ్చిన ఎలక్ట్రానిక్ మీడియా స్టేట్మెంట్లో బిజెపి నేత పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి కూడా టిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి కే మద్దతు తెలిపాలని చెప్పినట్లు యాదయ్య గౌడ్ ప్రకటించిన వీడియో కూడా హల్చల్ చేస్తుంది.

### నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**చార్మినార్,డిసెంబరు 3 ప్రభాతవార్త :** విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 4వ తేదీ గురువారం ఉదయం10 గంటలు నుంచి సాయంత్రం 4 గంటలు వరకు ఏజికాలనీ, అత్తాపూర్. కాంతారెడ్డి నగర్,హైదర్‌గూడ,జనప్రియ ఓహెచ్,జనప్రియ ఏబిసి,న్యూ ఫ్రెండ్స్ కాలనీ,శ్రీ వాసవీ దెవలపర్,లక్ష్మీనగర్ తది తర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు చార్మినార్ సిబిడి అధికారులు తెలిపారు.

# సాంకేతికతను సృజనాత్మకంగా వినియోగించాలి

**ఘట్‌కేసర్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** డిజిటల్‌యుగంలో టెక్నాలజీ సృజనాత్మకంగా వినియోగిస్తే దేశం ప్రపంచ పోటీలో ముందంజలో నిలుస్తుందని తెలంగాణ ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలక్రిష్ణారెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కృతి కళాశాలలో బుధవారం టెక్ ఎడ్యుకేషన్ సమ్మిత్-2025 కార్యక్రమాన్ని ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి జ్యోతిప్రజ్వల చేసి ప్రారంభించారు. సంస్కృతి కళాశాల ఎడ్యునెట్ ఫౌండేషన్, టాస్క్, ఐబిఎం స్కిల్స్ బిల్డ్ సంయుక్తంగా నిర్వహించిన టెక్ ఎడ్యుకేషన్ సమ్మిత్-ఫ్యాకల్టీ బిల్డ్ ఎ తాన్‌ను ప్రారంభించి మాట్లాడారు. 'పవర్ ఆఫ్ ఎజెంటిక్ ఎఐ విత్ ఐబిఎం గ్రానైట్ అండ్ లాంగ్‌ఫ్లో' అనే అంశంపై ఆధారంగా ఈబిల్డ్ ఎ-థాన్ జరుపగా 200 మంది అధ్యాపకులు హాజరుకాగా శిక్షణ పూర్తి చేసుకున్న 60 మంది ఫ్యాకల్టీలకు ధృవపత్రాలను అందజేశారు. బాలక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ ఆర్‌అండ్‌డి వాతావరణ పెరిగితే విద్యార్థుల జ్ఞానం, నైపుణ్యాలు అంతర్జాతీయ స్థాయిలో పెరుగుతాయని తెలిపారు. ఎఐ ఆధారిత నూతన భోధనా పద్దతులు, భవిష్యత్ సాంకేతికలపై స్పష్టమైన అవగాహన పొందినట్లు నిర్వహకులు తెలిపారు. ఈసందర్భంగా బాలక్రిష్ణారెడ్డి సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అభివృద్ది చెందిన దేశాలు ఆర్‌అండ్‌డిఎపై భారీగా పెట్టుబడులు పెట్టి ప్రపంచానికి కొత్త ఆవిష్కరణలు అందిస్తున్నాయని ఇందియా కూడా ఆదిశగా దృష్టి పెట్టాలన్నారు. ఈకార్యక్రమంలో టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా, సంస్కృతి విద్యాసంస్థల చైర్మన్ ఎవి.రమణారెడ్డి, ఐబిఎం కన్సల్టింగ్ ఎస్‌విఆర్ అసోసియేట్ పార్ట్నర్ అనిల్‌కుమార్, కళాశాల డైరక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.జానకీరాములు, కార్యక్రమ కన్వీనర్ పి.అరుణ్‌రెడ్డి, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



సంస్కృతిలో టెక్ ఎడ్యుకేటర్స్ సదస్సును ప్రారంభిస్తున్న టిహెచ్‌ఇసి చైర్మన్ బాలక్రిష్ణారెడ్డి



## పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీ పటిష్టత కోసం కృషి చేయాలి

**- ఎఐసిసి తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్**

**చార్మినార్,డిసెంబరు 3 ప్రభాతవార్త :** ఏఐసిసి తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌ను బుధవారం బహదూర్‌పుర, చార్మినార్,యాకుత్‌పుర అసెంబ్లీ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జిలు పులిపాటి రాజేష్ కుమార్,ముజీబుల్లా షరీఫ్,కె.రవిరాజ్‌లు మర్యాద పూర్వకంగా కలిశారు.ఏఐసిసి తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్,కొత్తగా హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులుగా నియమితులైన సయ్యద్ ఖాలీద్ సైఫుల్లాతో కలిసి హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి విషయమై చర్చించారు.పాతబస్తీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నాయకులు సమిష్టిగా కృషి చేయాలని ఏఐసిసి తెలంగాణ ఇంఛార్జి మీనాక్షి నటరాజన్ కోరారని బహదూర్‌పుర నియోజకవర్గంకాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి రాజేష్ కుమార్ తెలిపారు.

## జెహెచ్‌పిఎస్‌కు లెగసీ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డ్

**జూబ్లీహిల్స్, డిసెంబరు 3, ప్రభాతవార్తః**

జూబ్లీహిల్స్ పబ్లిక్ స్కూల్(జెహెచ్‌పీఎస్)కు లెగసీ ఆఫ్ ఎక్సలెన్స్ అవార్డు దక్కింది. టైమ్స్ ఎడ్యుకేషనల్ ఎక్సలెన్స్ అవార్డును అధ్యక్షుడు ఎ. మురళీ ముకుంద్, కార్యదర్శి దినకరబాబు, డైరక్టర్ ఎం. వరలక్ష్మి తదితరులు అందుకున్నారు. విద్యార్థులకు మంచి వాతావరణాన్ని పెంపొందించడం, పాఠశాల విద్యలో అచంచలమైన నిబద్ధతతకుగాను ఈ అవార్డును అందించినట్లు మురళీ ముకుంద్ తెలిపారు. సీబీఎస్ఈ పాఠ్యాంశాలతో ఉత్తమ పాఠశాలగా అవార్డు సాధించడం ఆనందంగా ఉందన్నారు.

## వట్టినాగులపల్లిలో భూవివాదం ..ఇరువర్గాలపై కేసు నమోదు

**గచ్చిబౌలి, డిసెంబరు 3 ప్రభాతవార్త**

భూవివాదంలో ఇరువర్గాల మీద కేసులు నమోదు చేసి, సదరు భూమిలో పనులు చేపడుతున్న జెసిబిలను స్వాధీనం చేసుకున్న సంఘటన గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి.. గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలోని గండిపేట మండలం వట్టినా గులపల్లిలో షా వంశస్థులకు చెందిన భూమి ఉంది. సర్వే నెంబరు 245లో పల్లవి షా, సతీష్ షా కుటుంబానికి 18 ఎకరా ల పైచీలుకు భూమి ఉండగా, ఇందులో కొంత ఔటర్ రింగు రోడ్డులో పోయింది. దీని పక్కనే ఉన్న 259 సర్వే నెంబరులో అవినాష్ షా కు ఒక ఎకరా పైచీలుకు భూమి ఉంది. కాగా వీరు ఇరువర్గాల మద్య బార్డర్ సమస్యతో పాటు భూమి తక్కువ ఉందనే వివాదం కొన్నేళ్లుగా కొనసాగుతుంది. కాగా ఈ మద్య కాలంలో అవినాష్ షా వర్గం తన భూమిని ఓ కంపెనీకి అగ్రిమెం ట్ చేశాడు. ఇందుకోసం రెండు రోజుల క్రితం కూలీలతో అవినా ష్ షా భూమి చదును, ప్రహరీగోడ పనులు చేపడుతుండగా పల్లవి షా పోలీసులకు పిర్యాదు చేసింది. దీంతో పోలీసులు పనులను అడ్డుకొని, అవినాష్ షాతో పాటు ముగ్గురి మీద కేసు నమోదు చేసి పనులు చేస్తున్న జెసిబిని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం మరోవర్గానికి చెందిన పల్లవిషా సైతం సదరు భూమిలో పనులు చేస్తున్నారని పిర్యాదు రావడంతో పల్లవి షా, ఆమె భర్త సతీష్ షాల మీద సైతం కేసు నమోదు చేశారు. ఈ మేరకు ఇరువర్గాల పిర్యాదుల మీద ఇరువర్గాల మీద కేసులు నమోదు చేయడంతో పాటు పోజిషన్‌లోకి ఎవ్వరూ వెళ్లకుండా స్టేటస్ కో విధించారు.

## 70 ఏళ్ల వృద్ధురాలు ఆత్మహత్యాయత్నం

**ఫిలింనగర్, డిసెంబరు 3, ప్రభాతవార్తః**

కుటుంబ సమస్యలతో ఫిలింనగర్‌లో 70 ఏళ్ల వృద్ధురాలు ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన ఇది. ఫిలింనగర్ పోలీసుల కథనం ప్రకారం.. ఫిలింనగర్‌లోని డ్రీమ్ వ్యాలీలో నివసించే సంతోషిదేవి(70) కుటుంబ సమస్యలతో మంగళవారం ఇంట్లో ఉన్న సమయంలో ఒంటిపై పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యకు ప్రయత్నించింది. ఇది గమనించిన స్థానికులు ఆమెను హుటాహుటిన ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో ఆమెకు వైద్య చికిత్స అందిస్తున్నారు. సంఘటనపై ఆమె అల్లుడు నరేష్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిలింనగర్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## 20,21 తేదీల్లో అంతర్జాతీయ ఓపెన్‌రాపిడ్ చెస్ టోర్నమెంట్

**ఏకాగ్రా చెస్ అకాడమీ వైస్ చైర్మన్ షరీఫ్ మహ్మద్**

**హైదరాబాద్, డిసెంబరు 3,ప్రభాతవార్త:**

ఏకాగ్రా చెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈ నెల 20, 21 తేదీల్లో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో అంతర్జాతీయ ఓపెన్ రాపిడ్ చెస్ టోర్నమెంట్స్ నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ వైస్ చైర్మన్, నంది అవార్డు గ్రహీత షరీఫ్ మహ్మద్ తెలిపారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో టోర్నమెంట్‌కు సంబంధించిన పోస్టర్లను నిర్వాహక డైరెక్టర్ గిరీష్ రెడ్డి, కార్యనిర్వహక కార్యదర్శి సౌమ్యా జానుతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2022లో తొలిసారిగా ఈ టోర్నమెంట్స్ నిర్వహించామని, 1,300లకు పైగా క్రీడాకారులు పాల్గొన్నారన్నారు. ఈ ఏడాది 2వేలకు పైగా పాల్గొంటారని ఆశిస్తున్నామని, ప్రధానంగా రాయ్ చౌదరి సప్తర్షి (భారత్), ట్విల్ కోపు సెరేజ్ (నెథర్లాండ్స్), సాంచెంకో బోరిస్ (రష్యా), పెట్రోస్ మారియన్ (బల్గేరియా) వంటి గ్రాండ్ మాస్టర్లు సైతం పోటీ పడుతున్నట్లు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులకు విభాగాల ఆధారంగా మొత్తం రూ.22,22,222 విలువైన బహుమతులను అందజేస్తామన్నారు. ఇతర వివరాలకు వెబ్‌సైట్‌లో సంప్రదించాలన్నారు.

### ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు

**నార్సింగి, డిసెంబర్ 3 ప్రభాతవార్త :** ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామని బండ్లగూడ కార్పోరేషన్ అధ్యక్షులు పి.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఎమ్మెల్యే చొరవతోనే మంజూరైన రూ.30.లక్షల నిధులతో ఒకటో వార్డు తిరుమలహిల్స్ కాలనీలో భూగర్భ డ్రైనేజి, సీసీ రోడ్డు పనులను కృష్ణారెడ్డి, కాలనీ అధ్యక్షులు హరీష్‌గౌడ్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారుల పాలనలో అన్నీ తానై ఎమ్మెల్యే ప్రజల ఇబ్బందులను దూరం చేస్తున్నారన్నారు. ఏ చిన్న సమస్య వచ్చినా వెంటనే ఎమ్మెల్యేను కలిసి విన్నవించుకుంటున్నామని, వేగంగా ఆయన స్పందించి అధికారులతో మాట్లాడి అవసరమైన నిధులు విడుదల చేయిస్తున్నారని తెలిపారు. ప్రజల సమస్యల పట్ల ఇంత వేగంగా స్పందించే గుణం ఉండడం వల్లనే ప్రకాశ్‌గౌడ్ వరుసగా నాలుగోమారు ఎమ్మెల్యేగా విజయం సాధించారని, ఐదోసారి సైతం ఆయన గెలుపును ఎవరూ అడ్డుకోలేరన్నారు. ఈ పనులు ప్రారంభమయ్యేందుకు సహకరించిన కమీషనర్ శరత్‌చంద్ర, డిఇఇ యాదయ్య, ఏఈ రాజ్ కుమార్‌లకు కాలనీ ప్రజల తరపున ధన్యావాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ ఉపాధ్యక్షులు సంజీవ్, ప్రతినిధులు రాజ్ కుమార్, గోపాల్, సైదులు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణపల్లిలో సర్పంచ్ పదవికి బహిరంగ వేలం

(మొదటి పేజీ తరువాయి)

ఏకగ్రీవం చేసుకోగా బుధవారం పల్లెతండా గ్రామ పెద్దలంతా సర్పంచ్‌గా విస్లావత్‌సరిత దేవిలాల్‌నాయక్, ఉప సర్పంచ్‌గా సేవ్యనాయక్‌లతో పాటు 8 మంది వార్డు సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉమ్మడి ఆర్కపల్లి గ్రామ పంచాయతీ నుండి గత ఎన్నికలలో 100శాతం ఎస్టీ జనాభా ఉండడంతో నూతన గ్రామ పంచాయతీగా ఏర్పడింది. గత ఎన్నికలలో ఈ పంచాయతీని ఏకగ్రీవంగా దేవుల నాయక్ ఎన్నుకున్నారు. అదే సంప్రదాయాన్ని కొనసాగిస్తూ సరితదేవీలాల్ నాయక్ అవకాశం కల్పించారు.

## రంగులు మారుతున్న పంచాయతీ రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

ఆ ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి విజయం కోసం పనిచేయకుండా తటస్థంగా వ్యవహరించి.. అనంతరం కాంగ్రెస్‌లోకి చేరారు. అదే సమయంలో శ్రీనివాస్ కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. శ్రీనివాస్ మాజీ మంత్రి మహేంద్రరెడ్డి అనుచరుడుగాను, నారాయణరెడ్డి ఎమ్మెల్యే మనోహరరెడ్డి అనుచరుడుగాను ఉంటున్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే మనోహరరెడ్డి ఆశీసులు ఉన్న నారాయణరెడ్డి సతీమణికే కాంగ్రెస్ నుంచి సర్పంచ్ బరిలో పోటీ చేసే ఛాన్స్ దక్కింది. దీంతో కినుక వహించిన శ్రీనివాస్ తన సతీమణితోపాటు, సోదరిచేత కూడా నామినేషన్లు వేయించినా ఆఖరి క్షణంలో తన భార్యను మాత్రమే బరిలో నిలిపారు.

**బిఆర్ఎస్‌లో చేరిన మాజీ సర్పంచ్, మాజీ యంపిటిసి**

మరోవైపు పెద్దేముల్ మండలం గాజీపూర్‌లో కాంగ్రెస్‌కు బిగ్ షాక్ తగిలింది. గ్రామ పంచాయతీ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో బుధవారం కాంగ్రెస్‌కు చెందిన పలువురు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గాజీపూర్ మాజీ సర్పంచ్ ఆనంద లక్ష్మి, మాజీ యంపిటిసి తిప్పన్నచారీ, సీనియర్ నాయకులు సాయిలుగౌడ్, రసూల్ లక్ష్మయ్య, హసేన్, శంకరప్ప తదితరులకు కండువా కప్పి మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పైలెట్ రోహిత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయంలోనే ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధి జరిగాయని అన్నారు. ప్రస్తుత పంచాయతీ ఎన్నికలలో బిఆర్ఎస్ అత్యధిక స్థానాలను కైవసం చేసుకొని విజయ దుందుభి మోగించడం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు.

## ప్రతి ఫైల్‌కూ రహస్య కోడ్

(మొదటి పేజీ తరువాయి)

తరలిస్తారు. బెయిల్ పిటీషన్ వేసిన సందర్భంలో ఏసీబీ అధికారులు సదరు నిందితుని అవినీతి చిట్టాలు ఒక్కొక్కటిగా విప్పుతారని తెలిసింది. దాంతో భయపడి బెయిల్ వచ్చేంత వరకు ఊచలు లెక్కించాల్సిన వస్తుందని అంటున్నారు. ఏసీబీకి చిక్కిన ప్రభుత్వ ఉద్యోగులపై సమాజంలో పెద్దగా సానుభూతి లభించడం లేదు. బాధిత కుటుంబ సభ్యులు మినహాయిస్తే చాలామంది టపాకులు పేల్చి, మిఠాయిలు పంచు కుని సంబరాలు జరుపుకుంటున్న సంఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఉద్యోగుల పరువు ప్రతిష్టకు భంగం వాటిల్లుతుందని తెలిసినా లంచాలకు చేతులు చాచడం మానుకోవడం లేదని అంటున్నారు. ప్రజలకు ఉచితంగా సేవలు అందించాలన్న లక్ష్యాన్ని కొంత కాలానికే మరిచి పోతున్నారు. ప్రభుత్వం నెలనెలా భారీగా వేతనాలు చెల్లిస్తున్నా అవినీతి ఉద్యోగులు మాత్రం ప్రజలను పీడించడం మానుకోవడం లేదు. మున్సిపాలిటీ, పోలీసు, రెవెన్యూ, ఫారెస్ట్, ఎక్సైజ్, రిజిస్ట్రేషన్లు, మైనింగ్, ఇంజనీరింగ్ విభాగాలు, విద్య, వైద్య, ట్రెజరీ తదితర విభాగాలు అవినీతికి చిరునామాలుగా మారాయని ఆరోపణలు వస్తున్నాయి.

**ఆరంభ శూరత్వం..**

జిల్లాకు బదిలీపై వచ్చే ఉన్నతాధికారులు 'అవినీతి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతాం, ఇసుక అక్రమ రవాణా చేస్తే తాట తీస్తాం, గంజాయి-డ్రగ్స్‌ను నిర్మూలిస్తాం, అక్రమార్కుల గుండెల్లో నిద్రపోతాం'.. వంటి రొటీన్ ప్రకటనలు చేయడం పరిపాటిగా మారింది. కానీ ఏనాడూ ఆయాశాఖల ఉన్నతాధికారులు పెద్దగా శాఖపరమైన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని విమర్శలు వస్తున్నాయి. ఏసీబీ అధికారులు పట్టుకున్నప్పుడే హల్‌చల్ చేయడం, తర్వాత దాన్ని విస్మరించడం జరుగు తున్నదని అంటున్నారు. అవినీతి అక్రమాలను అరికట్టి ప్రజలకు నిజాయితీగా సేవలు అందించే బాధ్యత ప్రభుత్వ అధికారులు, ఉద్యోగుల కర్తవ్యమని తెలిసినా పూర్తిస్థాయిలో ఎక్కడా అమలు కావడం లేదు.

## సిసిఐకి రూ.100 కోట్లు ఇవ్వండి

(మొదటి పేజీ తరువాయి)

కేంద్రమంత్రితో అపాయింట్‌మెంట్ తీసుకున్న సీసీఐ నేతలు స్థానిక సంస్థ మనుగడపై ఏకరువు పెట్టారు. నాలుగు దశాబ్ధాల క్రితం కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ దేశవ్యాప్తంగా ఐదు చోట్ల సీసీఐ కర్మాగారాలు నెలకొల్పగా పలు చోట్ల మూతపడ్డాయని, తాండూరు పరిశ్రమ మాత్రమే ప్రైవేట్ పరిశ్రమలకు ధీటుగా ఉత్పత్తులు సాగిస్తున్నదని గుర్తు చేశారు. పాత కాలపు యంత్రసామగ్రి ద్వారా పోటీ ప్రపంచంలో ముందుకు సాగడం కష్టతరమవుతున్న తరుణంలో కేంద్రం నుంచి నిధులు కావాలని కోరారు. ఆధునిక యంత్రసామగ్రి కొనుగోలు చేయడం, ముడిసరకు ఉపయోగించడం, కొత్త ఉద్యోగుల నియామకం, టెక్నాలజీ వినియోగం (ప్యాకింగ్ ప్లాంటు, సిమెంట్ మిల్లు, బొగ్గు మిల్లు, క్లింకర్ సిలో)పై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. కోట్ లింకేజ్ కోసం 36 ర్యాకులు కేటాయించాలని కోరగా అందుకు మంత్రి సానుకూలగా స్పందించారని యూనియన్ నాయకులు తెలిపారు. ఫ్యాక్టరీ అభివృద్ధి, కార్మికుల ఉపాధి, రక్షణ; యూనిట్ దీర్ఘకాలిక నిలకడ కోసం అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారని వివరించారు. సీసీఐకి పూర్వవైభవం తెచ్చేందుకు కేంద్రమంత్రి సానుకూలత వ్యక్తం చేయడం, ఎంపీ విశ్వేశ్వరరెడ్డి సహకరించడం పట్ల యూనియన్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు.

## సికింద్రాబాద్ జోన్లో బోడుప్పల్ కార్పొరేషన్

(మొదటి పేజీ తరువాయి)

సర్కిల్స్‌గా, మున్సిపల్ కమిషనర్లు డిప్యూటీ కమిషనర్లుగా ఆయా జోన్ల పరిధిలో మున్సిపల్ పరిపాలన కొనసాగనుంది. జిహెచ్ఎంసి పరిధిలో జోన్ల వారీగ ఆయా మున్సిపాల్టీలను చేర్చారు. ఓఆర్ఆర్ పరిధిలోపలి మున్సిపాల్టీల అన్నింటిని కూడ జిహెచ్ఎంసిలో విలీనం చేసిన సంగతి తెలిసిందే. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాలోని 4మున్సిపల్ కార్పోరేషన్లు,9మున్సిపాల్టీలు సికింద్రాబాద్, కూకట్‌పల్లి, ఎల్‌బినగర్ జోన్ల పరిధిలో పరిపాలన కొనసాగనుంది. ఇక పరిపాలన అంత కూడ జిహెచ్ఎంసి కమిషనర్ పర్యవేక్షణలో పురపాలక పాలన కొనసాగనుంది. ఇక త్వరలోనే మున్సిపాల్టీలను (కార్పొరేటర్) డివిజన్స్‌గా గుర్తించటానికి కసరత్తులు చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.

## నామినేషన్ పత్రాలు మాయం

(మొదటి పేజీ తరువాయి)

ఆర్ఓ కోటయ్యను ఆదేశించారు. రిజిష్టర్‌తో పాటు మాయమయ్యాయి, జైరాంతాండాకు(ఐ) చెందిన సర్పంచ్ పదవి కోసం వేసిన ఐదు నామినేషన్ పత్రాలలో ఒకటి, వార్డులకు చెందిన 21 నామినేషన్లో పదకొండు అపహరణకు గురయ్యాయి. అయితే నామినేషన్ పత్రాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతో ఎన్నికలు యదావిదిగా జరిగేందుకు ఆస్కారం ఉండటంతో సంబందిత అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. అయితే సంబందిత అధికారుల నిర్లక్షం ఫలితంగా నామినేషన్ పత్రాలు అపహరణకు గురైనట్లు తెలుస్తోంది. నామినేషన్ పత్రాలను భద్రపరిచే బీరువాకు తాళం లేకపోవడం, కార్యాలయానికి వేసిన తాళం తుప్పుపట్టడం, గేటుకు ఒక తలుపు ఉండటం బట్టి చూస్తే అధికారుల నిర్లక్షమేంటో అర్థమవుతోందని పలువురు ఆరోపిస్తున్నారు. నామినేషన్ పత్రాల అపహరణకు కారకులైన దుండగుల కోసం పోలీసులు విచారణ చేపట్టారు.




అవగాహన ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే నవీన్‌యాదవ్, చిత్రంలో సునీత జి కుమార్ తదితరులున్నారు.

## దివ్యాంగులను ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారు : ఎమ్మెల్యే నవీన్ యాదవ్

**జూబ్లీహిల్స్, డిసెంబరు 3, ప్రభాతవార్తః** దివ్యాంగులను ప్రోత్సహిస్తే అద్భుతాలు సృష్టిస్తారని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా మా ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పీచ్ అండ్ హియరింగ్(మిష్), రోటరీ క్లబ్ ఆఫ్ లేక్ డిస్ట్రిక్ట్ మొయినాబాద్ సంయుక్తంగా కేబీఆర్ పార్కు నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు బుధవారం అవగాహన నడకను నిర్వహించారు. ఈ అవగాహన వాక్‌ను ప్రారంభిం చిన నవీన్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వంతోపాటు ప్రైవే ట్ రంగాల్లో దివ్యాంగులకు సాధారణ వ్యక్తులతో సమాన అవకాశాలను కల్పించాలని ఆయన కోరారు. పారాఒలింపి క్‌లో పలువురు తమ ప్రతిభను ప్రపంచానికి చాటుతున్నారని అన్నారు. ఒలంపిక్ స్థాయిలోనూ పతకాలు సాధిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల్లో రక్షణాత్మక ఉద్యోగ భర్తీలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మిష్ వ్యవస్థాపకురాలు సునీత జి. కుమార్ మాట్లాడుతూ దివ్యాంగులను సమాజంలో తక్కువ చేసి చూ డవద్దని, వారికి కూడా సమాన హక్కులు ఉంటాయని అన్నారు. వారికి స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ సంస్థలు స్కిల్ డెవలప్‌మెంట్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కోరా రు. ఇటువంటి కార్యక్రమాల వల్ల వారిలో కొత్త ఉత్సాహం నెలకొని మరింత ఉత్సాహంగా పని చేస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో మిష్ విద్యార్థులు, వినికిడి సమస్యతో బాధపడుతున్న చిన్నారులు, వారి తల్లిదండ్రులు ,ఆడియాల జీ విద్యార్థులు, మిష్ అధ్యాపకులు పాల్గొన్నారు.



మన్‌సాన్‌పల్లి క్లస్టర్‌ను సందర్శించిన ఎన్నికల పరిశీలకులు, కలెక్టర్

## ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి

..జిల్లా ఎన్నికల పరిశీలకులు షేక్ హష్మీన్ బాష

**పెద్దేముల్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వికారాబాద్ జిల్లా ఎన్నికల పరిశీలకులు షేక్ హష్మీన్ భాష అధికారులకు సూచించారు. బుధవారం పెద్దేముల్ మండలంలోని మన్‌సాన్‌పల్లి క్లస్టర్‌లో నామినేషన్ల ప్రక్రియను జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్, అసిస్టెంట్ కలెక్టర్ హర్ష్ చౌదరిలతో కలిసి షేక్ హష్మీన్ బాష పరిశీలించారు. మన్‌సాన్‌పల్లి క్లస్టర్‌లో మన్‌సాన్‌పల్లి, కొండాపూర్, చైతన్యనగర్, దుగ్గాపూర్,మదనంతాపూర్ గ్రామ పంచాయతీలకు సంబంధించిన నామినేషన్లను స్వీకరించడం జరుగుతుందని పరిశీలకుల దృష్టికి రిటర్నింగ్ అధికారి తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా షేక్ హస్మీన్ భాష మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా నిర్వహించే క్రమంలో నామినేషన్ల ప్రక్రియలో ఎలాంటి తప్పులు, పొరపాట్లు లేకుండా చూడాలన్నారు.నామినేషన్ పత్రాలను జాగ్రత్తగా భద్రపరచాలని ఆమె సూచించారు. గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుడు ఒకటే నామినేషన్ వచ్చినప్పటికి ఏకగ్రీవం అని ప్రకటించకుండా నిబంధలనకు అనుగుణంగా రిటర్నింగ్ అధికారులు మెదలుకోవాలని సూచించారు.




దివ్యాంగులకు బహుమతులు అందజేస్తున్న యంఈఓ తదితరులు

## దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి

..మండల విద్యాధికారి నర్సింగ్‌రావు

**పెద్దేముల్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషిచస్తొందని మండల విద్యాధికారి నర్సింగ్‌రావు అన్నారు. బుధవారం ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా ఐఈఆర్‌పి శ్రీనివాస్‌గౌడ్ అధ్వర్యంలో పెద్దేముల్ మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వివిధ ఆటల పోటీలు నిర్వహించి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా నర్సింగ్‌రావు మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం పెన్షన్లు, విద్య, ఉపాధి అవకాశాలు, ఆర్థిక సహాయం, చట్టపరమైన రక్షణ తదితర వాటిని కల్పిస్తున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిఎం శివయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.అన్నపూర్ణ, ఫిజియోథెరపి శ్రీకాంత్, స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు అనిత, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు క్రీడలపై దృష్టి కేంద్రీకరించాలి

మండల విద్యాధికారి ఎం చంద్రశేఖర్



దివ్యాంగులకు బహుమతులు అందిస్తున్న ఎంఇఓ

**కేశంపేట, డిసెంబరు 3, ప్రభాతవార్త:** ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా దివ్యంగా విద్యార్థులకు క్రీడలపై అవగాహన కల్పించినట్లు మండల విద్యాధికారి చంద్రశేఖర్ తెలిపారు. ఈ క్రీడా పోటీలలో పాల్గొనేందుకు మండల కేంద్రం కేశంపేట తోపాటు మంగలిగూడా, అల్వాల నిర్ద వెల్లి, సంతాపూర్, బొదునంపల్లి, వేములనర్వ పాఠశాలల నుండి దివ్యంగా విద్యార్థులు క్రీడా కార్యక్రమాలలో పాల్గొన్నారు. దివ్యాంగ విద్యార్థులు క్రీడలపై ఉత్సాహాన్ని చూపిస్తూ క్రీడా కార్యక్రమాల్లో ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొన్నారని తెలిపారు. అనంతరం క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులను ఎం చంద్రశేఖర్ చేతులమీదుగా ప్రధానం చేశారు. అనంతరం క్రీడలలో పాల్గొన్న విద్యార్థులకు భోజన సదుపాయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎడ్యుకేషన్ ఉపాధ్యాయులు కె రవి, జ్యోతి, రజిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి, మోనిక, రజిత, లలిత, కళ్యాణి, సీతారాం, వైష్ణవి, సంతాపూర్ అరుణ్ స్వామి, ప్రవీణ్, కుమార్ రెడ్డి, జ్యోతి శరత్, సిఆర్పిలు మల్లేష్, రామకృష్ణ, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




## దివ్యాంగులను చిన్న చూపు చూడకూడదు

మర్పల్లి ఎంఇఓ కే అంజిలయ్య

**మర్పల్లి , డిసెంబరు 3, ప్రభాతవార్త:** దివ్యాంగుల పట్ల చిన్న చూపు చూడకూడదనీ మర్పల్లి ఎంఇఓ కె.అంజిలయ్య అన్నారు.దివ్యాంగులతో కలసి మెలసి ఉండడమే మానవత్వమనీ ఆయన అన్నారు.మర్పల్లి మండలంలోని మర్పల్లి ఉన్నత,ప్రాథమిక పాటశాలల అంతర్జాతీయ దివ్యాంగుల కార్యకమ్రాన్ని నిర్వహించారు.జిల్లా విద్యాశాఖ అధికారిణి రేణుకాదేవి ఆదేశానుసారం ఆయా పాఠవాలలో దివ్యాంగుల కార్యక్రమాన్ని నిర్వయించినట్లు ఆయన తెలిపారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల ఎప్పుడు చిన్నచూపు చూడకూడదనీ ఆందరితో కలసి మెలసి ఉండడమే మానవత్వానికి ప్రతీకని ఆయన అన్నారు.మదర్‌థెరిస్సా అన్నట్లు ప్రార్థించే పెదవులకన్న సహాయం చేసే చేతులుమిన్న అని ఆయన అన్నారు. దివ్యాంగులతో కలసి ఆట పాటలు ఏర్పాటు చేసి వారికి బహుమతులు అందజేసినట్లు ఆయన తెలిపారు.దివ్యాంగులకు వారి తల్లి తండ్రులకు భోజన సదూపాయం కలిపించినట్లు ఆయన తెలిపారు ఈకార్యక్రమంలో స్పెషల్ టీచర్,లక్ష్మన్,ప్రధానోపాధ్యాయురాలు ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## శామీర్‌పేట పెద్ద చెరువు నీటిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**శామీర్‌పేట, డిసెంబరు 3, ప్రభాతవార్త:** శామీర్‌పేట పెద్ద చెరువులోని నీటిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహంను ఈతగాళ్ల సహాయంతో పోలీసులు వెలికితీశారు. బుధవారం శామీర్‌పేట పెద్ద చెరువులోని నీటిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం తేలి ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందటంతో వెంటనే చెరువు వద్దకు వెళ్లి ఈతగాళ్ల సహాయంతో ఆ వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు బయటకు తీశారు. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం ఓ వ్యక్తి మృతదేహం నీటిపై తేలి ఆడుతూ స్థానికులకు కనిపించటంతో పోలీసులు ఈతగాళ్ల సహాయంతో వెలికి తీశారు. అయితే ఆ వ్యక్తి మృతదేహం పూర్తిగ కుళ్లిపోయి ఉండి ముఖం గుర్తుపట్టని స్థితిలో ఉందని, ఆ వ్యక్తి 3నుంచి 5రోజుల కింద చెరువులో పడి ఉండవచ్చని భావిస్తున్నట్లు వ్యక్తం పోలీసులు పేర్కొన్నారు. మృతదేహంపై ఎలాంటి బహిర్గత గాయాలు కనిపించలేదని, కుడి చెయ్యి, శోల్డర్ భాగంలో స్పష్టంగా ఒక పచ్చబొట్టు (టాటూ) ఉన్నట్లు తెలిపారు. అదనంగా కుడిచేతికి మణికట్టు ఒక నల్లటి దారం ఉందన్నారు. శవం ఎత్తు సుమారు 5అడుగులు 2అంగుళాలు కల్గి ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రి మార్చూరికి తరలించినట్లు పోలీసులు తెలిపారు. మృతుడి గుర్తింపు కోసం తగిన చర్యలు చేపట్టటంతో పాటు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా సమాచారం సేకరిస్తున్నట్లు శామీర్‌పేట సిఐ శ్రీనాథ్ పేర్కొన్నారు.

# సిఎం దిష్టి బొమ్మ దగ్ధం

**మేడ్చల్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** రాష్ట్ర సిఎం అయి ఉండి దేవుళ్లపై అనుచిత వాఖ్యలు చేయడం సరికాదని మేడ్చల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలు శైలజా హరినాథ్ అన్నారు. హిందూ దేవుళ్లను కించపరిచే విధంగా మాట్లాడినందుకు గాను మేడ్చల్ పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద సిఎం దిష్టి బొమ్మను బిజెపి నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగ ఆమె మాడ్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ మతం పైన, హిందూ దేవుళ్లపైన అనుచిత వాక్యాలు చేయడం సరైనది కాదని అన్నారు. హిందూ దేవుళ్లపై అవహేళన చేస్తూ మాట్లాడిన మాటలకు హిందువులంతా ఏకమవాల్సిన సమయం ఆసన్నమైంది అన్నారు. ఓటు బ్యాంకు రాజకీయలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి, జగన్ గౌడ్, జిల్లా కోశాధికారి లవంగ శ్రీకాంత్, మేడ్చల్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శులు జాకట ప్రేమ్ దాస్, కానుకంటి వంశీ విజయ్, మాజీ సర్పంచ్ మురళీధర్ గుప్త, నాయకులు పాతూరి సుధాకర్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, రాగం అర్జున్, రాఘవ రెడ్డి, వంశీధర్ రెడ్డి, మైసరి రాజు వంజరి, సర్వేశ్వర్ రెడ్డి, సాయికుమార్, కృష్ణ ప్రియ, అనిత, నరేందర్, ఈశ్వర్, వెంకటేష్, గౌలికర్ మహేష్, జాకట బాబు రాజ్, ఎన్. శ్రీనివాస్ గౌడ్, మహేందర్, మహేష్, నికిల్ వంజరి తదితరులు పాల్గొన్నారు.

**గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో.....**

గుండ్లపోచంపల్లి మున్సిపల్‌లో రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను బిజెపి నాయకులు దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి అమరం మోహన్ రెడ్డి మాట్లాడుతూ, హిందూ దేవుళ్లపై రేవంత్ అవహేళన చేస్తూ మాట్లాడిన మాటలకు హిందువులంతా ఏకమవాల్సిన సమయం అసన్నమైందని అయన అన్నారు, హిందూ దేవుళ్ళ జోలికివస్తే ఊరుకునేది లేదని ఈ సందర్భంగా అయన హెచ్చరించారు, పెళ్లికానోలకు హనుమంతుడు, మందుతాగేటోలకు ఇంకో దేవుడని ఇంత అహంకారపూరితమైన మాటలు మానుకోవాలని, కేవలం రాహుల్ ఖాన్ మెప్పు కొరకు రేవంత్ ఎంత శ్రమించిన పోయే కాలం దగ్గర్లోనే ఉందని అయన అన్నారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహబూనగర్ జిల్లా ఇంచార్జ్ రంజిత్ మోహన్, జిల్లా నాయకులు కృష్ణ గౌడ్, మాజీ కౌన్సిలర్ అమరం సరస్వతి, ప్రధాన కార్యదర్శులు కృష్ణ, చింతలపూడి రామారావు, నాయకులు కిషన్, సురేష్ ముదిరాజ్, నవీన్, అభిలాష్, అరుణ్, వినోద్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్‌లో సిఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బిజెపి నాయకులు

# అయ్యవారిపల్లి సర్పంచుకు అండగా నిలబడతా

...షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
...ఏకగ్రీవంగా సర్పంచిగా ఎన్నికైన గోపాల్ రెడ్డిని అభినందించిన ఎమ్మెల్యే
..గ్రామస్తులకు , పార్టీల నాయకులకు ఎమ్మెల్యే అభినందనలు
..అయ్యవారిపల్లి బ్రిడ్జిని పూర్తి చేయిస్తానని ఎమ్మెల్యే హామీ
..ఎమ్మెల్యేకు రుణపడి ఉంటానని గోపాల్ రెడ్డి కృతజ్ఞతలు



ఎమ్మెల్యేను కలిసిన గోపాల్ రెడ్డి

**షాద్‌నగర్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** గ్రామ అభివృద్ధి సంకల్పంగా భావించి రాజకీయాలకు అతీతంగా కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థి జి గోపాల్ రెడ్డిని సర్పంచ్‌గా ఎన్నుకోవడం పట్ల గ్రామస్తులకు నాయకులకు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభినందనలు తెలిపారు. అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకుడు జి గోపాల్ రెడ్డి బుధవారం జరిగిన నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ అనంతరం ఒకరే బరిలో ఉండడంతో సర్పంచ్ గా ప్రకటించారు. దీంతో సర్పంచ్ గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా అయ్యవారిపల్లి గ్రామస్తులతో కలిసి పెద్ద ఎత్తున ఎమ్మెల్యేను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే , గోపాల్ రెడ్డిని శాలువాతో సత్కరించి పూలమాలలు వేసి స్వీట్ తినిపించారు. పోటీ లేకుండా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. అయ్యవారిపల్లి గ్రామానికి ప్రధాన సమస్యగా మిగిలిన వంతెన నిర్మాణాన్ని త్వరలోనే పూర్తి చేస్తానని సర్పంచ్ గోపాల్ రెడ్డికి తాను అండగా నిలబడతానని ఎమ్మెల్యే శంకర్ భరోసా ఇచ్చారు. గ్రామంలో అభివృద్ధి కోసమే పార్టీలకు అతీతంగా ఎన్నికలు లేకుండా సర్పంచ్ అభ్యర్థిని ఎనుకునేందుకు సహకరించిన అన్ని వర్గాలకు గ్రామస్తులకు పార్టీ నాయకులకు ఆయన అభినందనలు తెలిపారు. పనిచేసే అభ్యర్థిని ఎన్నుకున్నందుకు ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. మరో మూడు నుండి ఆరు నెలల లోపు వంతెన నిర్మాణం జరిగేలా చర్యలు చేపడతానని సర్పంచ్ గోపాల్ రెడ్డికి ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే శంకర్, అయ్యవారిపల్లి గ్రామస్తులకు రుణపడి ఉంటాఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అదేవిధంగా ఎల్లవేళలా రుణపడి ఉంటాను అని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ జి గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఎంతో నమ్మకంతో తనపై విశ్వాసంతో గ్రామ పెద్దలు ఇతర పార్టీ నాయకులు ప్రజలు పెద్ద ఎత్తున సహకరించి ఎమ్మెల్యే విల్లపల్లి శంకర్‌పై నమ్మకంతో తనను సర్పంచ్‌గా ఎన్నుకున్నందుకు వారికి రుణపడి ఉంటానని తెలిపారు. అయ్య వారిపల్లి గ్రామ వాగుపై వంతెన నిర్మాణానికి ఎమ్మెల్యే శంకర్ ఎంతో పెద్ద మనసుతో ఒప్పుకోవడం త్వరలోనే వాటి పనులను పూర్తి చేస్తానని ఈ శుభ సందర్భంగా చెప్పడం తనకు దక్కిన మొదటి గౌరవంగా భావిస్తానని గోపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే ఆశీస్సు లతో ముందుకు సాగుతానని గోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అయ్యవారిపల్లి గ్రామ నాయకులు అంజన్ రెడ్డి, భరత్ సింహారెడ్డి, పురుషోత్తం రెడ్డి, ఏదిర మంజుల, నరసింహారెడ్డి, లక్ష్మయ్య, రుస్తుమ్ నరసింహులు, చంద్రమోళి, ఆంజనేయ, రాజ్ కుమార్, లింగం, ప్రసాద్ గ్రామాల నుండి భారీ సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

పేద పిల్లల కోసం ప్రభుత్వ పాఠశాల ప్రారంభం
..మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా

**కీసర, , డిసెంబరు 3, ప్రభాతవార్త:** ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని, పేద,మధ్య తరగతి పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా సూచించారు. బుధవారం కీసర మండలంలోని నాగారం మున్సిపాల్టీ పరిధిలోని రాంపల్లి 2బిహెచ్‌కె కాలనీలో నూతన ప్రభుత్వ పాఠశాలను ఆమె ప్రారంభించారు. దీనిలో డిఇఓ విజయకుమారి, నాగారం మున్సిపల్ కమిషనర్ భాస్కర్‌రెడ్డి, కీసర ఎంఇఓ ఎం.జమదగ్ని, కీసర కాంప్లెక్స్ హెచ్‌ఎం రవీందర్, రాంపల్లి 2బిహెచ్‌కె కాలనీకి సంబంధించిన 52బ్లాక్‌ల చైర్‌పర్సన్స్, స్థానికు మాజీ ప్రజాప్రతినిధుల పెద్దల సహకారంతో దానిలోని షాపింగ్ కాంప్లెక్స్‌లో అలాట్ చేసి మూడు హాల్స్‌లో ఈ పాఠశాలను శ్రీనివాస్ ఎస్‌జిటి ఆధ్వర్యంలో 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు ముప్పై మంది విద్యార్థులతో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఎఎస్‌ఓ అయ్యన్న ఇక్కడి వసతులను ఎండిఎం అవకాశాలను పరిశీలించారని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ ఈ కాలనీలో నివసించే 52బ్లాక్‌ల కుటుంబాల పిల్లల కోసం ఒక కిలోమీటర్ పరిధిలో ఎటువంటి ప్రభుత్వ పాఠశాల లేనందున ప్రభుత్వ విద్యాహక్కు చట్టం 2009ప్రకారం ప్రభుత్వ నిబంధనల ద్వారా ఈ పాఠశాలను ఏర్పాటు చేశామని, త్వరలో ఇక్కడనే నూతన భవనాన్ని సిఎస్ఐఆర్ దాతల ద్వారా నిర్మాణం చేపడుతామన్నారు. బడిగుడి అభివృద్దిలో రాజకీయాలకు తావు ఇవ్వకుండ అందరు కలిసి భవిషత్ తరాలకు ఉపయోగపడేలా పాఠశాల భవనాన్ని నిర్మించుకుందామన్నారు. పేద, మద్య తరగతి పిల్లల కోసం ప్రభుత్వం పాఠశాలను ప్రారంభించినందున తల్లిదండ్రులు పిల్లలను బడికి పంపి సద్వినియోగం చేసుకోవాలని, పిల్లలను బడిలో చేర్పించాలని ఆమె కోరారు.



రాంపల్లి డబుల్‌బెడ్‌రూమ్స్ కాలనీలో నూతన ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా,పాల్గొన్న డిఇఓ, తదితరుల దృశ్యం

# సిఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి

..తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్‌చారి విగ్రహాన్ని నిలబెట్టాలి
..విగ్రహం తయారీని పరిశీలించిన తండ్రి కాసోజు వెంకటా చారి ,నాయకులు
..రాజీవ్‌రహదారి పక్కన విగ్రహాన్ని పెట్టాలి
..ఎన్నికలకు ముందు సిఎం రేవంత్‌రెడ్డి విగ్రహం ఏర్పాటు చేసి నివాళులు అర్పిస్తాం అన్న వైనం

**శామీర్‌పేట , డిసెంబరు 3, ప్రభాతవార్త:** తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరునిగా నిలిచిన కాసోజు శ్రీకాంతచారి విగ్రహాన్ని గత ఎన్నికలకు ముందు సిఎం రేవంత్‌రెడ్డి తెలిపిన విధంగా రాజీవ్‌రహదారి ప్రాంతంలో ఆ విగ్రహాన్ని నిలబెట్టాలని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని శామీర్‌పేట ఉమ్మడి మండల విశ్వకర్మ విశ్వబ్రహ్మణ సంఘం వారు కోరారు. బుధవారం శామీర్‌పేట సమీపంలోని పూడురు శ్రీఅయ్యప్పస్వామి ఆలయం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు అమరుడు కాసోజు శ్రీకాంతచారి విగ్రహం తయారు చేసి సిద్దంగా ఉండటంతో అమరుడైన శ్రీకాంతచారి తండ్రి కాసోజు వెంకటాచారి శామీర్‌పేట ఉమ్మడి మండల విశ్వబ్రహ్మణ నాయకులతో కలిసి సందర్శించి విగ్రహాన్ని పరిశీలించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శామీర్‌పేట ఉమ్మడి మండల విశ్వకర్మ విశ్వ బ్రహ్మణ సంఘం నాయకులు అధ్యక్షులు వర్నోజు బాలకృష్ణచారి, ఉమ్మడి మండల మాజీ అధ్యక్షులు చింతోజు వీరబ్రహ్మణచారి, ఎంసిపల్లి కోశాధికారి వర్నోజు రాములుచారి మల్కాజ్‌గిరి మండల అధ్యక్షులు బంగారు మల్లేశ్‌చారి, సంఘం సభ్యులు పాల్గొని మాట్లాడుతూ గత ఎన్నికలకు ముందు సిఎం రేవంత్‌రెడ్డి తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు తెలంగాణ కోసం ప్రాణత్యాగం చేసిన కాసోజు శ్రీకాంత్‌చారి విగ్రహాన్ని రాజీవ్‌రహదారి ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని, విగ్రహాన్ని ఏర్పాటు చేసి నివాళులు అర్పిస్తామని తెలిపిన విధంగా ఇచ్చిన హామీని సిఎం నిలబెట్టుకోవాలని, శ్రీకాంతచారి విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. అయితే శ్రీకాంతచారి విగ్రహం తయారు ఉండి నిలబెట్టటానికి సిద్దంగ ఉందని విగ్రహాన్ని నిలబెట్టటానికి అనుమతి ఇవ్వాలని విశ్వకర్మ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు కోరారు. శామీర్‌పేట రాజీవ్‌రహదారి ప్రాంతంలో స్థలంను ఎంపిక చేసి శ్రీకాంతచారి విగ్రహాన్ని నిలబెట్టటానికి అనుమతి ఇవ్వాలని వారు కోరారు. సిఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి .

తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంత్‌చారి విగ్రహాన్ని పరిశీలించిన తండ్రి కాసోజు వెంకటాచారి, నాయకులు బాలకృష్ణచారి తదితరుల దృశ్యం





ఆసుపత్రిలో రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా వైద్యాధికారి

## బస్తీ దవాఖానా ఆసుపత్రి పరిశీలన

**కొడంగల్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** కొడంగల్,దౌల్తాబాద్ మండలాల్లో జిల్లా వైద్యాధికారి సువర్ణకుమారి సందర్శించారు. ఈ సందర్భంగా బుధవారం కొడంగల్ వచ్చిన అమె అంగడి రైచూర్ ప్రాథమిక ఆసుపత్రిని సందర్శించారు.అలాగే పలు బస్తీ దవఖానినాలను పరిశీలించిన అనంతరం అంగడిరైచూర్ పిహెచ్‌సి ఆసుపత్రిలో రికార్డులను పరిశీలించారు.ఆసుపత్రికివచ్చే రోగుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఎప్పటికప్పుడు మందులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని సూచించారు.రోగులకు వైద్య సేవలు అందిస్తూ ఆసుపత్రులపై రోగులకు భరోసా కల్పించాలన్నారు.విధులపట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు .ల్యాబ్ ఇతర పరికాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు.అలాగే బస్తీ దవఖానాలో పనిచేస్తున్న సిబ్బందికి ఆసుపత్రి నిర్వహణపై పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ రవీంద్రయాదవ్ ఇతర వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టేకుల్‌కోడ్ గ్రామ సర్పంచ్ ఎన్నిక ఏకగ్రీవం

**కొడంగల్,డిసెంబరు 3, ప్రభాతవార్త:** కొడంగల్ మండలంలోని టేకుల్‌కోడ్ గ్రామ సర్పంచ్,వార్డుల సభ్యుల ఎన్నికల ఏకగ్రీవమైంది.సర్పంచ్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా టేకుల్‌కోడ్ సర్పంచ్ స్థానానికి 6గురు అభ్యర్దులు నామినేషన్ దాఖలు చేయగా అందులో 5గురు అభ్యర్దులు తమ నామినేషన్‌లను ఉపసంహరించుకున్నారు.గ్రామస్థులంతా చర్చించి గ్రామ అభివృద్ధి కోసం పోటీలో ఉన్న అభ్యర్దులకు నచ్చుజెప్పడంతో ఏకగ్రీవానికి మార్గం సుగమమైంది.దీంతో కాంగ్రెస్ మద్దదారుడు సీ.రాజు ఏకగ్రీమైయ్యారు.అలాగే వార్డు సభ్యుల స్థానాలకు ఒక్కొక్కరే నామినేషన్ ఉండడంతో ఏకగ్రీవం కానున్నాయి.సర్పంచ్ వార్డు సభ్యుల ఏకగ్రీవానికి సంబంధించి అధికారికంగా ప్రకటన వెలువడాల్సి ఉంది.

## దేవరయాంజాల్‌లో జరిగిన ఉచిత వైద్య శిబిరం

**శామీర్‌పేట, డిసెంబరు 3, ప్రభా తవార్త:** దేవరయాంజాల్‌లో ఉచిత వైద్య శిబిరం జరిగింది. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాం జాల్‌లో మెడిసిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. దేవరయాంజాల్‌లోని బస్తీ దావాఖానా వద్ద వారు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి స్థానిక ప్రజలకు సేవలు అందించాలనే లక్ష్యంతో వారు వైద్య పరీక్షలు చేశారు. దీనిలో జనరల్ హెల్త్ చెకప్, బిపి, షుగర్, కంటి పరీక్షలు వంటి పలు సేవలను నిపుణులు, వైద్యులు డాక్టర్లు మేఘన, సాహితి, ప్రియలు పరీక్షలు చేసి ఉచితంగ మందులను పంపిణీ చేశారు. మార్కెటింగ్ విభాగం నుంచి ఆర్.సంజయ్, బాబు, పి.చేరాలు, జి.రాఘవేంద్రరెడ్డి, సిబ్బంది టి.కావ్య, సిహెచ్ కవితలు వైద్య పరీక్షలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ మెంబర్,తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ అద్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, శ్రీసీతారామచంద్రస్వామి దేవాలయ చైర్మన్ పెండెం లక్ష్మినారాయణ, ఎంఆర్‌పిఎస్ జాతీయ కళామండలి అధ్యక్షులు ఎన్.వై.అశోక్, నాయకులు ఈరగళ్ల మహేందర్, రామిడి శశిధర్‌రెడ్డి, మోహిత్, తదితరులు పాల్గొన్నారు. మెడిసిటీ వారు అందిస్తున్న సేవలను అభినందించి నాయకుల వైద్య బృందాన్ని సన్మానించి అభినందించారు. భవిషత్‌లోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని నాయకులు కోరారు.



దేవరయాంజాల్‌లో మెడిసిటీ హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఉచిత వైద్య శిబిరం జరిగిన దృశ్యం

## సిఎం చేసిన వ్యాఖ్యలను బిజెపి వక్రీకరించింది

..బిజెపిపై ఆగ్రహం వ్యక్తం చేసిన మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వజ్రేశ్‌యాదవ్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి , డిసెంబరు 3, ప్రభాతవార్త:** సిఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను బిజెపి నాయకులు కావాలని వక్రీకరించారని బిజెపి నాయకులపై మేడ్చల్ జిల్లా డిసిసి అధ్యక్షులు తోటకూర వజ్రేశ్‌యాదవ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ సమావేశంలో హిందూ దేవతల్లోనే ఒక్కొక్కరి అభిప్రాయం ఒక్కలా ఉందని అలాంటిది కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకుల అభిప్రాయాలు ఉండవని అన్నారని అంతే కాని హిందూ దేవాను దేవతలపై ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని దీన్ని బిజెపి రాజకీయం చేస్తుందని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వజ్రేశ్‌యాదవ్ తెలిపారు. ఈ విషయంలో బిజెపి నాయకులు పునసమీక్షించుకోవాలని, సిఎం రేవంత్‌రెడ్డి కూడ అనేక హిందూ దేవాలయాలను సందర్శించిన వ్యక్తి అని ఆయన గుర్తు చేశారు. బిజెపి నాయకులు మత పరమైన రాజకీయం చేయకుండ తెలంగాణ అభివృద్ధికి బిజెపి ఎంపిలు కూడ కృషి చేయాలని డిసిసి అధ్యక్షులు అన్నారు.



వజ్రేశ్‌యాదవ్




## బాలికా నేరాలు, సైబర్ క్రైమ్‌పై అవగాహన

**ఘట్‌కేసర్ రూరల్, డిసెంబరు 3, ప్రభాతవార్త:** పోచారం మున్సిపల్ అన్నోజీగూడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం బాలికా, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. రాచకొండ ఎల్‌బినగర్ ఎస్‌ఓటి ఇంచార్జ్ అడిషనల్ డిసిపి ఎండి.షాకీర్‌హుస్సేన్ సూచన మేరకు రాచకొండ ఏహెచ్‌టియు ఆధ్వర్యంలో ఐటీ కారిడార్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్నోజీగూడ జడ్పీస్కూల్‌లో విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఏహెచ్‌టియు ఎస్ఐ ఎండి.ఖలీల్‌అహ్మెద్, ఎఎస్ఐ జి.రంగారెడ్డి, డబ్ల్యుఎఎస్ఐ మీనాకుమారి, పీసీ భానుప్రసాద్, డబ్లుపిసీ జి.రజితలు హజరై అవగాహన నిర్వహించారు. ఎస్ఐ ఖలీల్ అహ్మద్ మాట్లాడుతూ బాలకార్మికులు, నిర్బంధ కార్మికులు, బాల బాలికలపై లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు, బాలికలు, మహిళలను మోసపూరితంగా, బలవంతంగా అపహరించి బలవంతపు వ్యభిచారం చేయించడం, బాలలను అమ్మడం అమ్మిన వారితో బిక్షాటన చేయించడం, బాలికలను వేధించడం, సైబర్ క్రైమ్స్ చేయించడం, అవయవాల మార్పిడికి వీళ్లను ఉపయోగించడం, మహిళలకు ప్రయాణంలో టి సేఫ్ అప్లికేషన్ ఉపయోగించడం, రోడ్డు భద్రతా, మత్తు పదార్థాల వాడకం, కొత్త చట్టాలైన భారత న్యాయసంహిత, భారతీయ నాగరిక్ సురక్ష, భారతీయ సాక్ష్యా అధినియమ్‌లపైన అవగాహన కల్పించారు. సైబర్ బెదింపులు, సైబర్ మోసాలకు గురైతే డయల్ 1930, ఉమెన్ హెల్ప్‌లైన్ 1091, చైల్డ్ హెల్ప్‌లైన్ 1091, 181, ఛైల్డ్‌హెల్ప్ లైన్1098/112 డయల్ 100 వంటి విభిన్న సేవల కోసం వేర్వేరుగా నంబర్లను ప్రజలు ఉపయోగించేవారని ప్రస్తుతం వీటటి స్థానంలో ఒక్కటే నంబర్ 112 కొనసాగనుందని తెలిపారు. ఈమూరఉప్పుతో అన్ని అత్యవసర సేవలకు వేగంగా సమర్థవంతంగా స్పందించడం జరుగుతుందన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన రెండవ విడత నామినేషన్‌ల ప్రక్రియ

**వికారాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రెండవ విడత సర్పంచ్, వార్డు మెంబర్ల నామినేషన్ల ప్రక్రియ ముగిసింది. రెండవ విడతలో సర్పంచ్ స్థానాలకు 1113 నామినేషన్లు, వార్డు సభ్యుల స్థానాలకు 3,425 నామినేషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు. వికారాబాద్ మండలంలోని గ్రామ పంచాయితీలలోని సర్పంచ్ స్థానాలకు 176 నామినేషన్లు రాగా, ధారూరు మండలంలో 189, మోమిన్‌పేట్ మండలం 164, నవాబుపేట్ మండలం 191, బంట్వారం మండలం 90, మర్పల్లి మండలం 183, కోట్‌పల్లి మండలంలో 120 నామినేషన్‌లు వచ్చినట్లు అధికారులు పేర్కొన్నారు. వార్డు సభ్యులకు గాను, వికారాబాద్ మండలంలో 396, ధారూరు మండలం 619, మోమిన్‌పేట్ మండలం 604, నవాబుపేట్ మండలం 634, బంట్వారం మండలం 261. మర్పల్లి 609, కోట్‌పల్లి 302 నామినేషన్లు వచ్చినట్లు అధికారులు తెలిపారు.

## అభ్యర్థులకు గుర్తుల కేటాయింపు

**జిల్లేడు చౌదరి గూడ, డిసెంబరు 3, ప్రభాతవార్త :** గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల కోసం పోటీ చేస్తున్న అభ్యర్థులకు బుధవారం గుర్తులు కేటాయించారు. మండలంలో 24గ్రామ పంచాయతీలకు గాను 120మంది నామినేషన్ వేశారు. ఇందులో 52మంది ఉపసంహారించుకోగా 68మంది పోటీలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. అలాగే 469మంది వార్డు సభ్యులకు నామినేషన్ లు వేయగా 39మంది ఉపసంహారించుకోగా 430మంది పోటీలో ఉన్నట్లు తెలిపారు.




## నామినేషన్లకు ఆసక్తి కనబరచని అభ్యర్థులు

**చౌడపూర్, డిసెంబరు 3, ప్రభాతవార్త :** పంచాయితి ఎన్నికల వేళ మండలంలో సర్పంచ్,వార్డు మెంబర్ల నామినేషన్లకు మొదటిరోజు అంతగా ఆసక్తి కనబడలేదు.. 24 గ్రామపంచా యతీలకు 6 నామినేషన్లు , 202 వార్డుమెంబర్లకు 10 నామినేషన్లు మాత్రమే తొలిరోజు వచ్చాయని ఎంపిడిఓ సోమలింగం తెలిపారు.. మండలంలోని నామినేషన్లు తీసుకునే క్లస్టర్ లను ఎంపిడిఓ సోమలింగం, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, పంచాయితీ కార్యదర్శి రాజిరెడ్డి సందర్శించారు.అయితే మండలంలో పలు గ్రామాల్లో సర్పంచులను ఏకగ్రీవం చేసేందుకు చర్చలు జరుగుతున్నాయి. మరి కొన్ని గ్రామ పంఛాయితీల్లో పార్టీల వారిగా అభ్యర్థుల ఎంపిక కొలిక్కి రాలేదని, ఒకే పార్టీలో ఇద్దరికి పైగా సర్పంచి అభ్యర్థిగా ఆశిస్తుండటంతో కాస్త ఆలస్యంగా నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.

## ముగిసిన ఎన్నికల అభ్యర్థుల ఉపసంహరణ ప్రక్రియ


నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థుల దృశ్యం

**కొత్తూరు, డిసెంబరు 3, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా కొత్తూరు మండలంలో బుధవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ ముగిసింది. మండలంలోని 12 గ్రామ పంచాయతీలకు గాను మొత్తం 54 మంది సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా, చివరి తేదీ నాటికి 22 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దీంతో మొత్తం 32 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో నిలిచారు. అదేవిధంగా 110 వార్డులకు గాను 299 మంది వార్డు సభ్యులు నామినేషన్లు దాఖలు చేశారు. వీరిలో ఉపసంహరణ చివరి రోజున 75 మంది వెనక్కి తగ్గగా, మొత్తం 224 మంది వార్డు సభ్యులు ఎన్నికల బరిలో నిలిచారు.మండలంలో 22 వార్డులు ఏకగ్రీవంకొత్తూరు మండలంలోని పలు గ్రామాల్లో వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవంగా ఖరారయ్యాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డులు వివరాలు గూడూరు 10వ వార్డు, ఇనుముల్ నర్వ 11వ వార్డు, కొడిచెర్ల 3వ వార్డ్, మక్తగూడ 1,2,3,5,6,7,8 వార్డులు, మల్లాపూర్ 8వ వార్డు, మల్లాపూర్ తండా 1,2,5,6,7 వార్డులు, పెంజర్ల 2,4,6,8 వార్డులు, వైయం తండా 1,5 వార్డులు గ్రామాలలో మొత్తము 22 మంది వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు వెల్లడించారు.

### మండలంలో 189 సర్పంచ్ నామినేషన్లు దాఖలు

**ధారూరు, డిసెంబరు 3, ప్రభాతవార్త :** స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో గత నెల 30న రెండో విడత నామినేష న్లు ప్రారంబ మయ్యాయి. ధారూర్ మండలంలోని 34 గ్రామపంచాయతీలు ఉన్నాయి. మండల వ్యాప్తంగా 10 క్లస్టర్లు ఏర్పాటు చేసి నామినేషన్ల ు స్వీకరించారు. అయితే ధారూరు మండల వ్యాపంగా 189 సర్పంచ్ నామినేష న్లు, 286 వార్డులకు గాను 619 నామినేషన్లు దాఖలు అయ్యాయని మండల అభివృద్ధి అధికారి నర్సింలు తెలిపారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో నామినేషన్ల ప్రక్రియ పూర్తయిందని చెప్పారు.


ఎంపీడీఓ నర్సిములు

## గ్రామాల్లో బిఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థిని సర్పంచ్‌గా గెలిపించుకోవాలి

**-మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్**

**మోమిన్‌పేట్.డిసెంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న



స్థానిక సంస్థల ఎన్నికల్లో మోమిన్ పేట్ మండలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన అభ్యర్థులు అత్యధిక స్థానాలు భారీ మెజారిటీతో గెలిచి సత్తా చాటి చూపాపాలని వికారాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. బుధవారం మోమిన్‌పేట్ మండల పరిధిలోని లచ్చనాయక్ తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతోష్, బిజెపి పార్టీ నాయకులు చవాన్ రాజు, వెంకటేష్‌లు వారి అ నుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని సర్పంచ్‌గా గెలిపించుకోవాలని కోరారు. అనంతరం లచ్చనాయక్ తండాలో ఏకగ్రీవంగా ఎన్నికైన వార్డు మెంబర్లు ప్రమీల జితేందర్, ప్రవీణ్ లకు శుభాకాంక్షలు తెలిపి, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లలితా చరణ్ సింగ్, సీనియర్ నాయకులు చందర్, మాజీ ఉప సర్పంచ్ గణపతి తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్ళాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్**

**వికారాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త :** దివ్యాంగులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకొని అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా మహిళా సమాఖ్య సమావేశము హాలు నందు జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏ ప్రభుత్వమైనా సమాజ అభివృద్ధిలో అందరికి సమాన హక్కులు కల్పించి పరిరక్షించే విధంగా అంతర్జీతీయ వికలాంగుల దినోత్సవం నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యాంగాపరంగా ఇచ్చిన హక్కుల ు సద్వినియోగ పరుచు కొని సమాజ అభివృద్ధిలో ముందుకు వెళ్ళాలని ఆకాంక్షించారు. అంత ర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రభుత్వం దివ్యాంగులకు హక్కుల ు కలిపించడంతో పాటు సమాజంలో వారి ప్రతి భ ను గుర్తించి ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. దివ్యాంగుల ఆత్మ స్థైర్యంతో ముందుకు వెళ్ళాలని, ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.
ఈ సందర్భంగా దివ్యాంగులు క్రీడలలో రాణించాలని, క్రీడల్లో గెలుపొందిన విజేతలకు ప్రశంసాపత్రంతో పాటు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంక్షేమశాఖ అధికారి కృష్ణవేణి, మెప్మా పీడీ రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

# ఎన్నికల భద్రత కట్టుదిట్టం

**-కొత్తూరు మండలంలో పోలీసుల విస్తృత పర్యటనలు**

**-ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు .. ఇన్స్పెక్టర్ నర్సయ్య**

**కొత్తూరు, డిసెంబరు 3, ప్రభాతవార్త :** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా కొత్తూరు మండలంలో జరుగుతున్న స్థానిక ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు, పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం ఇన్‌స్పెక్టర్ నరసయ్య తన సిబ్బందితో కలిసి మల్లాపూర్, మల్లాపూర్ తండా, గూడూర్, రాగ్యా తండా, మక్తగూడ, మెట్టుగూడ తండా ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల సందర్భంగా ఏవైనా ఆటంకాలు, అశాంతి పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యల భాగంగా పేట్రోలింగ్ నిర్వహించినట్లు పోలీసు అధికారులు తెలిపారు. ప్రజలు నిశ్చింతగా, భయభ్రాంతులు లేకుండా ఓటు హక్కు వినియోగించుకోందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే ఎవరిపైనా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. ప్రజలు కూడా శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.


గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

## పూడూరు మండలంలో నామపత్రాల స్వీకరణ ప్రారంభం


పూడూరు మండలం మన్నెగూడలో పోలింగ్ ఆఫీసర్‌కు సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న దరక్షన్ తమ్మన్నా,అజీంపటేల్ తదితరులు


చెన్‌గోముల్‌లో పోలింగ్ అధికారికి నామపత్రాలు అందజేస్తున్న సర్పంచ్ అభ్యర్థి బురిగేరి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

**పూడూరు, డిసెంబరు 3, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ ఎన్నిల సందర్భంగా మొదటిరోజు బుధవారం పూడూరు మండలంలోని క్లస్టర్ కేంద్రాలో నామపత్రాల సమర్పణ కార్యక్రమం ప్రారంభ మైంది. మండలం పరిధిలో 32 గ్రామ పంచాయతీలు ఉండగా, నామపత్రాల స్వీకరణ కోసం మొత్తం 9క్లస్టర్లను అధికారయంత్రాంగం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచ్ అభ్యర్థులు, వార్డుసభ్యుల అభ్యర్థులు తమ నామపత్రాలను పోలింగ్ అధికారులకు అందజేశారు. మన్నెగూడ క్లస్టర్‌లో మన్నెగూడ సర్పంచ్ అభ్యర్థిగా దరక్షన్ తమ్మన్నా, మీర్జాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా కొనింటి సుజాతమల్లేశం, చెన్‌గోముల్ క్లస్టర్‌లో చెన్‌గోముల్ సర్పంచ్ అభ్యర్థిగా బురిగేరి శ్రీనివాస్‌రెడ్డి, కడ్మూరు సర్పంచ్ అభ్యర్థిగా కొమరబండ శివశంకర్ తమ నామపత్రాలను పోలింగ్ అధికారులకు సమర్పించారు. నామపత్రాల స్వీకరణ మొదటి రోజు కావడంతో పోటీ చేసే అభ్యర్థులు మధ్యాహ్నం వరకు క్లస్టర్ కేంద్రాలకు మందకొడిగానే వచ్చారు.

## మండలములో 24 సర్పంచ్,32 వార్డు మెంబర్లకు నామినేషన్

**దోమ,డిసెంబరు 3, ప్రభాతవార్త :** దోమ మండలములోని 36 గ్రామ పంచాయతీలకు గాను బుధవారం నాడు (మెదటిరోజు)24 మంది సర్పంచ్ అభ్యర్థులు,32 మంది వార్డు సభ్యులు నామినేషన్ వేసినట్లు యంపిడిఓ గ్యామా తెలిపారు.అయినాపూర్ గ్రామపంచాయతీలో1,పాలెపల్లిలో1,దోమలో1,ఉట్‌పల్లిలో1,రాకొండలో3, తిమాయపల్లి1,బోంపల్లి1,బాస్పల్లి1,బడెంపల్లి1,గంజిపల్లి1,దాదాపూర్1,కొత్తపల్లి1,బ్రహ్మన్‌పల్లి1,బుద్లాపూర్2, దొంగయెన్కెపల్లి1,శివారెడ్డిపల్లి1,దోర్నాల్‌పల్లి1,మోత్కూర్1,మైలారం2,ఖమ్మంనాచారం1,నామినేషన్ వేశారు. పోతిరెడ్డిపల్లి,బోంపల్లితాండా,బట్లచందారం,కొండాయపల్లి,దిర్స ంపల్లి,తండా,మల్లేపల్లి,గుండాల్,కిష్టాపూర్, పలుగుతాండా,గొట్లచెల్కతాండా,పెద్దాతాండా,గూడుర్,గొడుగోనిపల్లి,గోన్యానాయక్‌తాండాలలో నామినేషన్ వేయలేదని అన్నారు.

## దాతల సహకారం మరువలేనిది.ఎంఇఓ వెంకట్

**దోమ , డిసెంబరు 3, ప్రభాతవార్త :** పాఠశాలకు దాతలు అందిస్తున్న సహకారాలు ఎప్పటికి మరువలేనిది అని దోమ మండల విద్యాదికారి వెంకట్ అన్నారు.బుదవారం నాడు దోమ మండల కేంద్రములోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలకు ఆర్యన్‌రాజ్‌పుట్,శ్రీదివన్‌బూపతి,సామాజిక సేవకురాలు అనిత,నికిత ప్రోత్సా హంతో సూమారుగా 80 వేల విలువగల వాలిబాల్,సెటిల్‌కోర్టు పోల్స్,స్పోర్ట్స్ మెటిరియల్,స్టడి మెటిరియల్,స్టేషనరి అందించినట్లు తెలిపారు.దాతలు అందిస్తున్న సహకారంతో విద్యార్థులు చక్కగా చదివి ఆటలు ఆడి ఉన్నత స్తాయికి ఎదగాలని అన్నారు.క్రీడలు మానసిక,శారిరకంగా ఎదగడంతోపాటు క్రమశిక్షణకు దోహదం చేస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమములో ఎంపిడిఓ గ్యామా,ఎస్ఐ వసంత్, డిప్యూటి తహసిల్‌దార్ నర్సి ములు,గండిపేట పాఠశాల ప్రదానోపాద్యాయులు రాములు,కస్తూరిబాగాంది పాఠశాల ఉపాద్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.



విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పీ స్నేహామెహ్రా

# ఆభరణాల కోసమే వృద్ధురాలి హత్య

**-కేసును ఛేదించిన పోలీసులు**

**వికారాబాద్,డిసెంబరు 3, ప్రభాతవార్త :** పూడూరు మండలం చెన్‌గొముల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గత కొన్ని రోజుల క్రితం గోనె సంచిలో ఓ వృద్దురాలి శవం లభించిన సంఘటన పాఠకులకు విధితమే. ఈ కేసును పోలీసులు ఛేధించడంతో జిల్లా ఎస్పీ స్నేహా మెహ్రా బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. గత నెల 18న చెన్‌గొముల్ గ్రామానికి చెందిన బేగరి రాములమ్మ(80) అనే వృద్ధురాలు ను అదే గ్రామానికి చెందిన బెల్కటూర్ నరేష్, మెహార్, భుతుల్ లు బంగారు, వెండి ఆభరణాల కోసం వృద్దురాలిని గొంతు నులిమి హత్య చేశారు. మృతురాలి ఒంటిపై ఉన్న బంగారు గుండ్ల దండ, 6 వెండి గాజులు, ముక్కు పుడుక తీసుకుని, శవాన్ని గోనె సంచిలో కట్టి అదే గ్రామానికి చెందిన పాడుబడ్డ ఓ ఇంటిలో పడవేశారు. ఈ విషయం తెలియక కుటుంబ సభ్యులు రాములమ్మ అదృశ్యమైందని భావించి చెన్‌గొముల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నవంబర్ 24న రాములమ్మ శవం కనిపించడంతో పోలీసులు రంగంలోకి దిగి, సీసీ టీవీ ఫుటేజీ ఆధారంగా నింధితులను అదుపులోకి తీసుకుని విచారించారు. రాములమ్మను ముగ్గురు కలిసి హత్య చేసినట్లు నింధితులు ఒప్పుకొన్నారు. ఈ మేరకు నింధితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఎస్పీ తెలిపారు. కేసును ఛేధించిన పోలీసు అధికారులను ఎస్పీ అభినంధించారు.


అనంతగిరి అటవీ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలస్తున్న ప్రియాంక వర్గీస్

## అనంతగిరిని సందర్శించిన ముఖ్య అటవీ సంరక్షణాధికారి ప్రియాంక వర్గీస్

**వికారాబాద్, డిసెంబరు 3, ప్రభాతవార్త :** అనంతగిరి అటవీ ప్రాంతాన్ని, ధారూరు అటవీ ప్రాంతాన్ని బుధవారం చార్మినార్ సర్కిల్ ముఖ్య అటవీ సంరక్షణాధికారి డాక్టర్ ప్రియాంకా వర్గీస్ సందర్శించారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ప్లాంటేషన్‌ల ు, అనంతగిరి ఎకో-అర్బన్ పార్క్ లో చేపట్టిన పనుల ు తనిఖీ చేశారు. ధారూర్ రేంజ్ పరిధిలోని రుద్రారం రిజర్వు ఫారెస్ట్ లోని 10 హెక్టార్ల ఎస్.ఎం.ఎం.ప్లాంటేషన్, వికారాబాద్ రేంజ్ పరిధిలోని అనంతగిరి అర్బన్ పార్క్ లోని వాచ్ టవర్, గెజిబో పనుల ు పరిశీలించారు. ఆనంతగిరిలో సందర్శకులకు వసతుల ు మరింతగా మెరగుపరచాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట వికారాబాద్ జిల్లా అటవీశాఖ అధికారి జి.జ్ఞానేశ్వర్, వికారాబాద్ రేంజ్ అధికారి కె.శ్యామ్ కుమార్, ధారూర్ రేంజ్ అధికారి బి.రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అమర వీరుడా నీకు వందనం

**తెలంగాణ ఉద్యమకారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి వెంకట్రాంరెడ్డి**

**తెలంగాణ సమాజం ఎల్లప్పుడూ శ్రీకాంత్ చారికి రుణ పడి ఉంటుంది**

**షాద్‌నగర్‌లో తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కీశే. కాసోజు శ్రీకాంత్‌చారి 16వ వర్ధంతి**

**షాద్‌నగర్, డిసెంబరు 3, ప్రభాతవార్త :** తెలంగాణ మలిదశ ఉద్యమ తొలి అమరుడు కీర్తిశేషులు కాసోజు శ్రీకాంత్ చారి 16వ వర్ధంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ అంబేద్కర్ చౌరస్తా లో శ్రీకాంతాచారి చిత్రపటానికిఫరూఖ్ నగర్ మండల మాజి జెడ్పీటీసీ సభ్యుడు, తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పి. వెంకట్ రాంరెడ్డి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రాం రెడ్డి కార్యక్రమాన్ని ఉద్దేశించి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు గుర్తింపు పత్రాలు, ప్లాట్లు ఇవ్వాలని, కాంగ్రెస్ పార్టీ పైనా నమ్మకంతో ఉన్నారు కావున ఎమ్మెల్యేలు మంత్రులు ముఖ్యమంత్రినీ సంప్రదించి ఉద్యమకారులకు న్యాయం చేయగలరనీ ఈ సందర్భంగా కోరారు. శ్రీకాంత్ చారి అమర్ హై అంటూ పెద్ద ఎత్తున ఉద్యమకారులు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షుడు దొడ్డి రవీందర్, నేతలు రవి కుమార్ గౌడ్, అదెట్ల రాజు, మేకల వెంకటేష్,రావుఫ్, రాఘవేందర్, చందన వెల్లి మల్లేష్ , మోటే శ్రీనివాస్, మధసి కుర్వ సంఘం నేత డాక్టర్ విఠల్, సింగ పాగ శివ కుమార్ , శేఖర్ గౌడ్, రాములు తదితరులు పాల్గొన్నారు.


శ్రీకాంత్ ఆచారి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

## బిఆర్‌ఎస్‌లో బగ్గుమన్న వర్గ పోరు

**సీనియర్ గులాబీ నేతల దారి ఎటో...? అందరి దృష్టి ఆ నేతలపైనే..**

**నందిగామ,డిసెంబరు 3, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉన్న నందిగామలో గులాబీ పూరేకులు రాలిపోతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ అనంతరం గత పదేళ్ల కాలం నుంచి గుబాలించిన గులాబీ వనంలో గత ఏడాది నుండి వర్గపోరు మొదలైంది. మలిదశ తెలంగాణ ఉద్యమం కాలం న్నుడి పోరాడిన ఉద్యమకారులను ఆ పార్టీ హైకమాడ్ విస్మరించడంపై వారు అలక బూనినట్లు విశ్వసనీయ వర్గాల ద్వార తెలిసింది. ఇటీవల నందిగామలో జరిగిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నామినేషన్ పర్వంలో కానీ, ర్యాలీలో కానీ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కనిపించకపోవడంపై ఈ ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది. గేమ్ చేంజెస్ ట్రబుల్ షూటర్ గా ముద్రపడిన సీనియర్ నేతలు ఎటువైపు మొగ్గు చూపుతారో వేచి చూడాల్సిందే.

## ద్విచక్ర వాహనాలు ఢీ..ఒకరు మృతి

**కొడంగల్,డిసెంబరు 3, ప్రభాతవార్త :** ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతిచెందారు.స్దానికులు తెలిపిన వివరాల ప్రకారం..హైద్రాబాద్,బిజాపూర్ జాతీయ రహదారిపై పురపాలిక పరిధిలోని బూల్కాపూర్ స్టే సమీపంలో నారాయణపేట్ జిల్లా కోస్గీ పట్టణానికి చెందిన మణికొండ చెన్నయ్య(25) బుధవారం కొడంగల్ నుండి రావులపల్లి వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా చిన్ననందిగామ నుంచి వస్తున్న దౌల్తాబాద్ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన దస్తప్ప,రాములమ్మల బైక్‌ను ఢీ కొట్టాడు.ఈ సంఘటనలో చెన్నయ్య సంఘటన స్దలంలోనే మృతి చెందగా బైక్‌పై వస్తున్న దంపతులిద్దరికి బలమైన గాయాలైయ్యాయి.వారిని కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.కాగా మృతుడు చెన్నయ్యకు గత 8 నెలల క్రితం వివాహం జరిగింది.భార్య సుజాత ప్రస్తుతం 5 నెలల గర్బవతిగా ఉందని తెలిపారు.ఈ సంఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని ఎస్సై జీవీ.సత్యనారాయణ తెలిపారు.

## వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రం కోర్సుల్లో శిక్షణా కార్యక్రమాలు

**...ఆసక్తి ఉన్న వారు దరఖాస్తులు చేసుకోవాలి..మేడ్చల్ జిల్లా యువజన,క్రీడల అధికారి దామోదర్‌రెడ్డి**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, డిసెంబరు 3, ప్రభాతవార్త :** జిల్లాలోని దేవరయాంజాల్‌లో ఉన్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో వివిధ కోర్సులలో శిక్షణ ఇవ్వనున్నట్లు ఆసక్తి ఉన్న వారు ధరఖాస్తులు చేసుకోవాలని మేడ్చల్ జిల్లా యువజన,క్రీడల అధికారి దామోదర్‌రెడ్డి సూచించారు. బుధవారం ఆయన పేర్కొంటూ మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలో ఉన్న దేవరయాంజాల్‌లో కొనసాగుతున్న వృత్తి నైపుణ్య శిక్షణ కేంద్రంలో వివిధ కోర్సులో శిక్షణ ఇవ్వటానికి 26వ బ్యాచ్ ప్రారంభం అవుతుందని, ప్రవేశాల కోసం ధరఖాస్తులు కోరుతున్నట్లు ఆయన తెలిపారు. దీనిలో కంప్యూటర్, బ్యూటీషియన్, మగ్గం, ఫ్యాషన్ డిజైనింగ్ ట్రేడ్‌లలో మూడు నెలల పాటు శిక్షణ ఇవ్వటం జరుగుతుందని అన్నారు. ఆసక్తి ఉన్న వారు వాటిలో శిక్షణ పొందటానికి ధరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. ఇతర వివరాలకు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా యువజన, క్రీడల అధికారి కార్యాలయంలో ఇతర వివరాలకు ఈ నెంబర్‌కు 7660919518ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

**కేశంపేట, డిసెంబరు 3, ప్రభాతవార్త:** కేశంపేట మండల పరిధిలోని సంగెం గ్రామానికి చెందిన ఆవుల శేఖర్ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం తెల్లవారు జామున మృతి చెందాడు, గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కేశంపేట తాజా మాజీ జడ్పిటిసి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, మృతుడి కుటుంబ సభ్యులకు అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటామని ఆమె తెలిపారు.అనంతరం అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు నవీన్ ద్వారా రూ.5వేలును మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.